సాక్షి 24|7

రంగారెడ్డి

గురువారం 31-8-2017



భూ రికార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 90 రోజుల్లో ఈ రికార్డులను ప్రక్షాళన చేయనున్నారు. దీనికి అనుగుణంగా రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎకరాకు రూ.8వేల చొప్పున పెట్టుబడి రాయితీ ఇవ్వాలని నిర్ణయించిన సర్కారు.. ఆ లోపు రికార్డులు సరిదిద్దే ప్రక్రియ పూర్తి చేసేలా షెడ్యూల్‌ను ఖరారు చేసింది.



ప్రక్షాళన.. మరోసారి

సాక్షి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి:


భూ రికార్డుల ప్రక్షాళనకు మరో అవకాశం లభించింది. ఇప్పటికే వెబ్‌ల్యాండ్ సాఫ్ట్‌వేర్ ద్వారా తప్పొప్పులను సవరించిన రెవెన్యూ యంత్రాంగం.. రికార్డుల పరిశీలనకు క్షేత్రస్థాయిలో పర్యటించనుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న భూ సర్వే కంటే ముందు రికార్డులను సంస్కరించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్దేశించారు. ఇందులో భాగంగా తేదీలను కూడా ఖరారు

మిగతా 6వ పేజీలో ▶

ప్రజాప్రతినిధులకే పెత్తనం..

సభ్యులను నామినేట్ చేసే అధికారం పూర్తిగా ప్రజాప్రతినిధులకే కట్టబెట్టడంతో రికార్డుల సవరణకు రాజకీయ రంగు పులుముకుంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సభ్యుల నియామకం మొదలు ప్రతి దాంట్లో ప్రజాప్రతినిధుల జోక్యం మొదలైతే.. ప్రక్షాళన ప్రక్రియ పక్కదారి పట్టి వివాదాస్పదంగా మారే అవకాశంలేకపోలేదని అధికార వర్గాలు అంటున్నాయి.

జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతుల వివరాలు..



మొత్తం : 2,43,088

- రికార్డుల పరిశీలన తర్వాతే భూ సర్వే
- పట్టణ ప్రాంతాలు మినహా 24 మండలాల్లో ప్రక్షాళన
- రైతు సమన్వయ సమితిల నియామకం
- ఒకటో తేదీ నుంచి కార్యాచరణ
- 90 రోజుల్లో రికార్డుల ప్రక్షాళన పూర్తికి నిర్దేశం
- వివాదాస్పద భూములకు దూరం



గంగమ్మ ఒడికి గణనాథుడు

ఐదు రోజుల పాటు పూజలందుకున్న వినాయకుడిని బుధవారం ఘనంగా నిమజ్జనం చేశారు. కడ్తాలలో నృత్యాలు, పోతరాజుల విన్యాసాలతో ప్రదర్శన నిర్వహించారు.

20లో ▶



అంగన్‌వాడీలో పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పుతున్న మల్లమ్మ



మమతల పాఠాలు!

మంగల్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో వైవిధ్య సేవలు

- జాతీయస్థాయి పురస్కారానికి ఎంపికైన టీచర్
- తెలంగాణ రాష్ట్రం నుంచి ఆమె ఒక్కరే..
- నేడు ఢిల్లీలో అవార్డు అందుకోనున్న మల్లమ్మ

6లో ▲

కలకలం!

మంత్రి మహేందర్‌రెడ్డి సమక్షంలో టీఆర్‌ఎస్ నాయకుడి ఆత్మహత్యాయత్నం

- ఉద్యమకారులకు గుర్తింపు లేదంటూ మనస్తాపం..
- ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్న అయూబ్‌ఖాన్
- పరిస్థితి విషమం.. హైదరాబాద్‌కు తరలింపు
- పలుచోట్ల మంత్రికి వ్యతిరేకంగా నిరసనలు
- ఉద్యమకారులను విస్మరిస్తున్నారంటూ ఆగ్రహం

తాండూరు: ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో పాల్గొన్న టీఆర్‌ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో తాండూరులో కలకలం రేగింది. అదీ స్థానిక ఎమ్మెల్యే, మంత్రి మహేందర్‌రెడ్డి సమక్షంలో చేయడంతో అక్కడున్న వారు నిర్ఘాంతపోయారు. బుధవారం టీఆర్‌ఎస్ పట్టణ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మంత్రి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ మాట్లాడారు. తాను పార్టీకి ఎనలేని సేవలు చేసినా.. సరైన గుర్తింపు లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల పార్టీలో చేరిన వారికి మంత్రి ప్రాధా న్యం ఇస్తున్నారని, తనలాంటి ఉద్యమకారులను పట్టించుకోవడం లేదని తెలిపారు. అనంతరం ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. వెంటనే అతడిని హైదరాబాద్‌కు తరలించారు.


ద్రోహులకే పదవులు..

ఉద్యమకారులను విస్మరించి తెలంగాణ ద్రోహులుగా ముద్రపడిన వారికి మంత్రి మహేందర్‌రెడ్డి పార్టీ పదవులు కట్టబెట్టడంపై విమర్శలు

మిగతా 6వ పేజీలో ▶

మంత్రి ఇంటి ఎదుట భారీ బందోబస్తు

తాండూరులోని మంత్రి మహేందర్ రెడ్డి ఇంటి వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉద్యమకారులు మంత్రి ఇంటిని ముట్టడిస్తారన్న సమాచారం మేరకు పోలీసులు చర్యలు తీసుకున్నారు. పట్టణంలోని అంబేద్కర్‌చౌక్, ఇందిరా చౌక్‌తో పాటు ప్రధాన కూడల్లో బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఎస్పీ అన్నపూర్ణ తాండూరుకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత కట్టుదిట్టం చేశారు.



కాలిన గాయాలతో అయూబ్‌ఖాన్



అయూబ్‌ఖాన్ (ఫైల్)



మంటల్లో అయూబ్‌ఖాన్



ఆరుట్లలో కంకర తేలిన రోడ్డును పరిశీలిస్తున్న జంగయ్య తదితరులు

వార్డుల్లో సీసీ రోడ్లు వేయాలి

వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగయ్య గౌడ్

మంచాల: నిత్యం ప్రజలు వెళ్లే వార్డుల్లో సీసీ రోడ్లు వేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదగోని జంగయ్య గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆరుట్లలోని 6,7 వార్డుల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆరుట్లలో అవసరం లేని చోట కూడా సీసీ రోడ్లు వేశారన్నారు. నిత్యం ప్రజలు తిరిగే 6,7 వార్డుల్లో మాత్రం రోడ్లు వేయలేదన్నారు. ప్రధానంగా ఉడుతల లక్ష్మయ్య ఇంటి నుంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరకు కచ్చితంగా సీసీ రోడ్డు వేయాల్సిన అవసరముందన్నారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ మండల నాయకులు ఎన్నుదుల మహేష్, జోగు బుగ్గరాములు, సుంకరి దానయ్య గౌడ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ధాన్య భాండాగారంగా తెలంగాణ

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేల్



గోదాములను పరిశీలిస్తున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సామేల్



మొక్కలు నాటుతున్న సామేల్, కాలె యాదయ్య తదితరులు

చేవెళ్ల: తెలంగాణ రాష్ట్రాన్ని ధాన్య భాండాగారంగా చేయాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. బుధవారం చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్మించిన గిడ్డంగులను స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం జరిగిన సమావేశంలో సామేల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రైతులు పండించిన పంటలు నిల్వ చేసుకునేందుకు పెద్ద ఎత్తున గిడ్డంగులను నిర్మించినట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 95లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలు ఉన్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 27 లక్షల మెట్రిక్ టన్నుల గోదాములు అందుబాటులో ఉన్నాయని, మరో లక్ష మెట్రిక్ టన్నుల గోదాములు నిర్మాణంలో ఉన్నాయని చెప్పారు. తెలంగాణ అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలకు కళ్లు మూసుకుపోయాయని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దేవుని విజయలక్ష్మి శర్వలింగం, వైస్ చైర్మన్ మాసన్నగారి మానిక్‌రెడ్డి, పంచాయతీ చాంబర్ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.యాదగిరి, చేవెళ్ల టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ పద్మావసంతం, విఠలయ్య పాల్గొన్నారు.

రెజ్లింగ్ స్వర్ణ పతక విజేత అస్లాంకు సన్మానం



రాజేంద్రనగర్: రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో బండ్లగూడ విజ్ఞాన్ కళాశాల విద్యార్థి మహ్మద్ అస్లాం బంగారు పతకం సాధించడం అభినందనీయమని కళాశాల చైర్మన్ గౌరీ సతీష్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో మహ్మద్ అస్లాంను సన్మానించారు.

దేశాభివృద్ధిలో యువతదే కీలక పాత్ర

నెహ్రూ యువ కేంద్రం జిల్లా ఇన్‌చార్జి కృష్ణారావు



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణారావు

షాద్‌నగర్‌రూరల్: దేశాభివృద్ధిలో యువతరానిదే కీలక పాత్ర అని నెహ్రూ యువ కేంద్రం జిల్లా ఇన్‌చార్జి కృష్ణారావు అన్నారు. బుధవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యువజన సంఘాల నిర్మాణం– బలోపేతంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువతరం తలుచుకుంటే సాధించలేనిదేమీలేదన్నారు. గ్రామీణ స్థాయిలో యువజన సంఘాలు బలోపేతమై అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని సూచించారు. ప్రజల్లోని మూఢ నమ్మకాలు, సమస్యల పరిష్కారానికి వారిని ఎప్పటికప్పుడు చైతన్యవంతులను చేయాలని సూచించారు. కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం సమన్వయకర్త వినోద్‌కుమార్, ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, సంతోష్, గంగిరెడ్డి, వంశీకృష్ణ, కరుణాకర్, సురేష్, అలియా పాల్గొన్నారు.

‘ధర్మ దీక్ష’కు తరలిరండి

తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ అసోసియేషన్ పిలుపు

సాక్షి, రంగారెడ్డి జిల్లా: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ని రద్దు చేయాలన్న డిమాండ్‌తో తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ అసోసియేషన్ సెప్టెంబర్ 1న తలపెట్టిన ‘ధర్మ దీక్ష’ సభకు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు, ఉద్యోగులు తరలిరావాలని ఆ సంఘం అధ్యక్షులు కె.గోపాల్, అసోసియేట్ అధ్యక్షులు ఎండీ బషీర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శంషాబాద్ ఎంపీడీఓ కార్యాలయ మైదానంలో ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే ‘ధర్మ దీక్ష’ను విజయవంతం చేయాలన్నారు. ఉద్యోగులకు కనీసం సామాజిక భద్రత లేని విధంగా సీపీఎస్‌ను ప్రభుత్వాలు తీసుకొచ్చాయని చెప్పారు. దీని ఫలితంగా ఉద్యోగుల భవిష్యత్‌ప్రశ్నార్థకంగా మారిందని, దీనికి వ్యతిరేకంగా పోరాడి పాత పెన్షన్ విధానాన్ని తిరిగి సాధించుకోవాలన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే ఉద్యోగం ఊస్టే

ఈజీఎస్ క్షేత్రసహాయకులపై డీఆర్‌డీఓ ప్రశాంత్‌కుమార్ ఆగ్రహం



ప్రశాంత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న అంజయ్య, ఉపాధి కూలీలు

యాచారం(ఇబ్రహీంపట్నం): విధుల్లో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా ఉద్యోగం ఊడుతుందని డీఆర్‌డీఓ ప్రశాంత్‌కుమార్ హెచ్చరించారు. మండల పరిషత్ కార్యాయంలో బుధవారం ఈజీఎస్ పని తీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛభారత్ కింద ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించేలా ప్రభుత్వం సంకల్పించిందన్నారు. రెండు రోజుల్లో మండలంలోని 20 గ్రామాల్లో ఇంటింటి సర్వే చేసి అర్హుల జాబితా సిద్ధం చేసి నివేదిక పంపాలని ఆదేశించారు. పేదలు మరుగుదొడ్లు నిర్మించుకుంటే వెంటనే వారికి డబ్బులు అందజేసేలా కృషి చేయాలని సూచించారు. విధుల్లో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా, సర్వే నివేదిక ఆలస్యమైన చర్యలు తీసుకోవడం ఖాయమని స్పష్టంచేశారు. హరితహారంలో భాగంగా చాలా గ్రామాల్లో టార్గెట్ ప్రకారం మొక్కలు నాటలేదని అన్నారు. ఏ గ్రామంలోనూ 40 వేల మొక్కలు తక్కువగా కాకుండా నాటాలని ఆదేశించారు. కొందరు ఈజీఎస్ క్షేత్ర సహాయకులు విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లు తెలుసుకుని వారిపై తీవ్రంగా మండిపడ్డారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీఓ నాగభూషణం, సాంకేతిక, క్షేత్రస్థాయి సహాయకులు పాల్గొన్నారు.

ఉపాధి బకాయిలు అందేలా చూడండి..

ఉపాధి కూలీల బకాయిలను వెంటనే చెల్లించేలా కృషి చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.అంజయ్య డీఆర్‌డీఏ ప్రశాంత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. మండలంలోని 20 గ్రామాల్లోని కూలీలకు రూ. కోటికిపైగా బకాయిలు అందాల్సి ఉందన్నారు. బకాయిల చెల్లింపునకు కృషి చేస్తానని డీఆర్‌డీఓ హామీ ఇచ్చారు.

మాడ్గుల ఇన్‌చార్జి ఎంఈఓ తొలగింపు?

తప్పుడు నివేదికల ఫలితంగా డీఈఓ నిర్ణయం



రామాంజన్‌రెడ్డి

మాడ్గుల: తప్పుడు నివేదికలు సమర్పించిన ఫలితంగా మాడ్గుల ఇన్‌చార్జి ఎంఈఓ రామాంజన్‌రెడ్డిని బాధ్యతల నుంచి తొలగించినట్లు సమాచారం. మాడ్గుల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా ఉన్న రామాంజన్‌రెడ్డికి ఏడాది క్రితం ఇన్‌చార్జి ఎంఈఓ బాధ్యతను అప్పగించారు. కాగా.. ఆయన పనితీరుపై పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులు జిల్లా కలెక్టర్, డీఓఈలకు ఫిర్యాదులు చేశారు. గత నెలలో మాడ్గులకు వచ్చిన మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, రంగారెడ్డి జెడ్పీ చైర్‌పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డిలకు సైతం స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు ఫిర్యాదు చేశారు. మాడ్గుల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య, యూనిఫాంల పంపిణీ, ఇతరత్రా వివరాలతో కూడిన నివేదికలను జిల్లా అధికారులకు అందజేయడంలో నిర్లక్ష్యం వహించడంతో పాటు తప్పుల నివేదిక అందించినట్లు సమాచారం. పలు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య అధికంగా చూపించి విద్యా వలంటీర్ల పోస్టులు మంజూరు చేయించారనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో విద్యాశాఖకు తప్పుడు సమాచారంతో కూడిన నివేదికలను అందించడంతో పాటు పాఠశాలల పర్యవేక్షణ, సమావేశాలకు గైర్హాజరు వంటి కారణాలతో మంగళవారం ఆయనను ఇన్‌చార్జి ఎంఈఓ బాధ్యతల నుంచి తొలగించి తలకొండపల్లి ఎంఈఓ సర్దార్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ డీఈఓ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది.



ప్రకాశ్‌సింగ్‌ను అభినందిస్తున్న ఎంపీపీ తలారి మల్లేశ్ తదితరులు

ప్రకాశ్‌సింగ్‌కు గణేష్ కేసరి టైటిల్

మణికొండ: హైదరాబాద్ కేంద్రంగా ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ధూల్‌పేట కేంద్రంగా మల్లయోధుల పోటీలు జరగటం ఆనవాయితీ. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలోని కుస్తీ వీరులు ఇందులో పోటీపడతారు. ఈ నేపథ్యంలో గణేశ్ కేసరి టైటిల్‌ను మొదటిసారిగా గండిపేట మండలం వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ భగవాన్‌సింగ్ కుమారుడు, కుస్తీవీరుడు గడీల ప్రకాశ్‌సింగ్ దక్కించుకున్నారు. మంగళవారం రాత్రి హోరాహోరీగా సాగిన పోరులో ప్రత్యర్థులను చిత్తుచేసి ఆయన గణేశ్ కేసరిగా నిలిచారు. ప్రకాశ్‌సింగ్‌తో పాటు ఇదే గ్రామానికి చెందిన శ్రీధర్‌చారి 66కేజీల విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తలారి మల్లేశ్, సర్పంచ్ స్వరూప నగేశ్‌యాదవ్, ఖానాపూర్ సర్పంచ్ ఆర్.నర్సింహ, మణికొండ ఎంపీటీసీ సభ్యుడు కె.రామకృష్ణారెడ్డి, ధర్మపురి తదితరులు ప్రకాశ్‌సింగ్‌ను అభినందించారు. రాబోయే రోజుల్లో మరెన్నో టైటిల్స్‌ను సాధించాలని వారు ఆకాంక్షించారు.



గణేశ్‌కేసరి టైటిల్‌తో ప్రకాశ్‌సింగ్

బిల్లు అడిగితే దాడి చేశారు

- కరెంట్ బిల్లు చెల్లించాలని కోరితే ఏఈపై తండ్రీకొడుకుల దాడి
- పోలీసులకు బాధితుడి ఫిర్యాదు



ఎస్ఐ కృష్ణకు ఫిర్యాదు చేస్తున్న ఏఈ, ఏడీ తదితరులు

పరిగి: విద్యుత్ బిల్లు చెల్లించాలని అడిగిన ట్రాన్స్‌కో ఏఈపై ఓ వ్యక్తి తన ఇద్దరు కొడుకులతో కలిసి దాడి చేశాడు. ఈ సంఘటన పరిగిలో బుధవారం చోటు చేసుకుంది. బాధిత ఏఈ తెలిపిన వివరాల ప్రకారం.. పరిగి ఖాన్ కాలనీకి చెందిన ఎండీ ఆశం తన ఇంటి విద్యుత్ మీటర్ తిరగకుండా చేసి విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డాడనే అభియోగంపై గతంలో విజిలెన్స్ అధికారులు కేసు నమోదు చేశారు. దానికి సంబంధించి అతడు వినియోగించిన విద్యుత్ మీటర్ ల్యాబ్‌కు పంపించారు. పరీక్షల అనంతరం మీటర్ తిరగకుండా చేసి రూ. 1.25 లక్షల విలువ చేసే కరెంటు అదనంగా వినియోగించారని పేర్కొంటూ.. సదరు మొత్తం చెల్లించాలని తేల్చారు. ఈమేరకు ఆశంకు నోటీసులు జారీ చేశారు. అతడు స్పందించకపోవటంతో బుధవారం పరిగి విద్యుత్ ఏఈ రాంచంద్రయ్య తన సిబ్బందితో కలిసి ఆశం ఇంటికి వెళ్లాడు. డబ్బులు చెల్లించాలని సూచించారు. అందుకు నిరాకరించటంతో కరెంటు కనెక్షన్ కట్ చేసి ఆ పక్కనే ఉన్న మరో ఇంటికి బిల్లుల కోసం వెళ్లారు. అంతలో వెనకాల నుంచి వచ్చిన ఆశంతోపాటు అతడి ఇద్దరు కుమారులు తనపై దాడి చేసి కొట్టారని, కాళ్లతో తన్నారని ఏఈ రాంచంద్రయ్య తెలిపారు. తనను కులం పేరుతో దూషించారని చెప్పారు. అనంతరం ఆయన తన సిబ్బంది, ఏడీ రాంబాబుతో కలిసి ఎస్ఐ కృష్ణకు ఫిర్యాదు చేశారు. విచారణ జరిపి కేసు నమోదు చేస్తామని ఎస్ఐ తెలిపారు. విధులకు ఆటంకం కలిగించడంతో పాటు కులంపేరుతో దూషించి దాడి చేసిన వ్యక్తులపై కఠినచర్యలు తీసుకోవాలని ఆయా దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అయితే, కొందరు నాయకులు ట్రాన్స్‌కో ఏఈకి ఫోన్ చేసి రాజీ కుదుర్చుకోవాలని ఒత్తిడి తీసుకొస్తున్నట్లు సమాచారం.

నేడు నగరానికి సుహాసినీరెడ్డి మృతదేహం



సుహాసినీరెడ్డి (ఫైల్)

మణికొండ: అమెరికాలో కారు ప్రమాదంలో మృతిచెందిన సుహాసినీరెడ్డి(35) మృతదేహం గురువారం రాత్రి హైదరాబాద్‌కు చేరుకోనుంది. గత గురువారం అమెరికాలోని ఫ్లోరిడా సిటీలో కారు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. ఆమె భర్త ఆర్. సురేశ్‌రెడ్డి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తుండగా.. కొంతకాలంగా అక్కడే స్థిరపడ్డారు. ఆమెకు కుమారుడు సుచీర్‌రెడ్డి(7) ఉన్నాడు. మృతదేహం రాత్రి 10గంటల వరకు గండిపేట మండలం, బండ్లగూడ గ్రామపంచాయతీ పరిధిలోని కాళీ మందిర్ వద్ద వారి స్వగృహానికి చేరుకుంటుందని, శుక్రవారం ఉదయం 10గంటలకు లంగర్‌హౌస్‌లోని సంగంలో అంత్యక్రియలు నిర్వహిస్తామని ఆమె తండ్రి మహేందర్‌రెడ్డి విలేకరులకు తెలిపారు.

ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్టు



శంకర్‌పల్లి పోలీసుల అదుపులో నిందితులు

శంకర్‌పల్లి: వైన్స్‌లో పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టుకొని శంకర్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. శంకర్‌పల్లి ఎస్సై క్రాంతికుమార్ తెలిపిన వివరాలు.. శంకర్‌పల్లి మండల కేంద్రంలో పికాక్ వైన్స్‌లో బుధవారం తెల్లవారుజామున పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే పోలీసులు అక్కడికెళ్లి పేకాట ఆడుతున్న శేఖర్, మహేష్ వెంకటేష్, సిద్ధు, జాఫర్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.3720 నగదు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మూఢనమ్మకాలపై విద్యార్థులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న నాస్తిక సంఘం సభ్యుడు

కొందుర్గు: విద్యార్థులు బాల్యం నుంచే ప్రశ్నించే అలవాటు నేర్చుకోవాలని ఎస్ఎస్ఎఫ్(సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్) జాతీయ సమన్వయకర్త బైరి నరేష్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఆర్టిస్టు అసోసియేషన్, భారత నాస్తిక సమాజం సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు మూఢనమ్మకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎస్ఎఫ్ జాతీయ సమన్వయకర్త బైరి నరేష్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పలు సైన్స్ విషయాలను మెళకువలను వివరించారు. మూఢ నమ్మకాలపై పలు ఆసక్తికర సన్నివేశాలను చేసి చూపించారు. దయ్యాన్ని బంధించడం, నీళ్లను పెట్రోల్ చేయడం, ఇసుక కాయిన్స్, పచ్చగడ్డి మండించడం, నాలుకకు శూలంతో కుచ్చుకోవడం వెనకున్న మెళకువలపై అవగాహన కల్పించారు. నాస్తిక్ రాకేష్, బైరి అచ్చుత్, పల్లె ప్రశాంత్ బృందం వివరించారు.

బాధితురాలికి పుస్తెలతాడు అందజేత



గొలుసు అప్పగిస్తున్న సీఐ గురువయ్యగౌడ్

చేవెళ్ల: చోరీకి గురైన బంగారు పుస్తెల తాడును పోలీసులు రికవరీ చేసి కోర్టు ఆదేశాలతో బాధితురాలికి అందజేశారు. చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో బుధవారం చేవెళ్ల సీఐ గురువయ్య గౌడ్ బాధితురాలికి పుస్తెల తాడును అందించారు. ఈ సందర్భంగా ఆయన వివరాలను వెల్లడించారు. చేవెళ్ల మండలంలోని అల్లవాడ గ్రామానికి చెందిన అత్తెల్లి విజయమ్మ 2017 ఏప్రిల్ 20న రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆమె మెడలో నుంచి 3.2తులాల బంగారు పుస్తెలతాడును అపహరించాడు. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు నాగర్ కర్నూల్‌కు చెందిన ముగ్గురు నిందితులు ఎం. శ్రీను, ఎం. క్రిష్ణ, పి. రమ్మలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి చోరీ సొత్తును రికవరీ చేసి రిమాండ్‌కు తరలించారు. రికవరీ చేసిన ఆభరణాలను కోర్టులో డిపాజిట్ చేయగా బుధవారం కోర్టు ఆదేశాలతో బాధితురాలికి అందజేశారు. పోలీస్ కానిస్టేబుల్ కీర్తి తదితరులు పాల్గొన్నారు.

వ్యభిచార గృహం మూసివేత



ఇంటిని సీజ్‌చేస్తున్న పోలీసులు

ఆమనగల్లు: పట్టణంలోని షాద్‌నగర్ రోడ్డులో ఉన్న ఇంటిని బుధవారం పోలీసు, రెవెన్యూశాఖ అధికారుల ఆధ్వర్యంలో సీజ్ చేశారు. షాద్‌నగర్ రోడ్డులో ఉన్న ఓ ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్నారని సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించి విటుడు, వ్యభిచార గృహం నిర్వాహకురాలిని అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో వ్యభిచారం నిర్వహిస్తున్న ఇంటిని ఆమనగల్లు ఎస్సై రామలింగారెడ్డి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ భారతీభాయి ఆధ్వర్యంలో సీజ్ చేశారు. కార్యక్రమంలో ఎస్సై సురేశ్‌యాదవ్, వీఆర్ఓ ప్రదీప్ తదితరులు ఉన్నారు.

అడ్రస్ చూసి.. పార్శిల్ తెరిచి.. షూలో దాచి

అమెజాన్ గోదాం నుంచి సెల్‌ఫోన్లు మాయం ● సీసీ టీవీ ఫుటేజీలతో నిందితుడి పట్టివేత

శంషాబాద్ రూరల్(రాజేంద్రనగర్): పని చేసే కంపెనీకే కన్నం వేసిన ఓ ఘనుడుని పోలీసులు అరెస్టు చేసి కటకటాల వెనక్కి పంపారు. ఎస్సై అహ్మద్ పాషా తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రామంజాపూర్‌తండా వాసి ఆంగోతు నర్సింహ(20) రషీద్ గూడ సమీపంలో ఉన్న మహీంద్ర లాజిస్టిక్ కంపెనీ గోదాంలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ గోదాంలో అమెజాన్ కంపెనీకి చెందిన వివిధ రకాల వస్తువులను భద్రపరుస్తారు. ఆన్‌లైన్‌లో ఆర్డరు చేసిన వారికి ఇక్కడి నుంచే వాటిని సరఫరా చేస్తుంటారు. చిరునామాల ఆధారంగా గోదాంలోని వస్తువులను వేరు చేసే పనిని నర్సింహకు అప్పగించారు. ఇతను గోదాంలోని పార్శిళ్లను అనుమానం రాకుండా తెరిచి దొంగిలిస్తున్నాడు. పార్శిళ్లలో ఉన్న సెల్‌ఫోన్‌లను షూలో దాచి అపహరిస్తున్నాడు. ఈ నెల 23న గోదాం నుంచి రెండు సెల్‌ఫోన్‌లు మాయమైనట్లు గుర్తించిన గోదాం నిర్వాహకులు సీసీ ఫుటేజీలను పరిశీలించారు. అందులో నర్సింహ సెల్‌ఫోన్‌లు దొంగిలించినట్లు స్పష్టంగా కనిపించడంతో మరుసటి రోజు దీనిపై శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో భాగంగా నర్సింహను అదుపులోకి తీసుకుని విచారించగా.. మొత్తం 6 సెల్‌ఫోన్‌లు దొంగలించినట్లు అంగీకరించాడు. అతని వద్ద రూ.50 వేల విలువ చేసే ఆరు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్న పోలీసులు బుధవారం రిమాండ్‌కు పంపారు.

Automobiles

VEHICLE FOR SALE

■ **4 TATA ACE, 2 Dost and 3 407** Available for Sale. For Details Contact. Gujjari Gardens, Quthbullapur. 9334116963. [H-693628]

Education

■ **CA-IPCC-2nd** గ్రూప్ (ఇదే ఎటెమ్ట్‌లో తప్పక పాసయ్యే విధంగా) ట్యూషన్ ప్రోగ్రామ్! కాన్ఫిడెన్స్‌తో సంప్ర॥ AK's ఆనంద బాగ్ మల్కాజ్‌గిరి, Hyd-47 ఫోన్: 9703558265 [HA-48542]

TUITIONS

■ **Maths 99 Academy Home** Tuitions 1-X/ Inter/ IIT/ Eamcet/ B.Tech/ Degree/ Diploma/ GRE/ GMAT/ Arithmetic: 8297797077 [H-693623]

■ **Sairam Home Tutions offer Exp, I -** XII SSC, CBSC,ICSC, Inter, EAMCET, AIEEE, IIT, B.Tech, Deg Welcome M/F. Ph: 8328099273, 9247315777 [HA-005]

Real Estate

■ అభివృద్ధి చెందుతున్న చోట పెట్టుబడి పెట్టండి అధిక రాబడి పొందండి. HYD- వరంగల్ హైవేలో ఆలేరు వద్ద ప్రగతి రిసార్ట్స్ వారి DTCP వెంచరులో ప్లాట్లు కలవు. Ph: 93917 72345 [G-617319]

BUILDING CONSTRUCTION

■ **HMDA/ GHMC/ DTCP... Building Plans** & Designs, Layout Permis sions, online Submissions/ Approvals, LRS Shortfalls. 9030745554. [H-693240]

FLAT FOR SALE

■ **SFT 3,300/లకే VJA బందర్‌రోడ్డు** దగ్గరలో తాడిగడపలో స్విమ్మింగ్‌పూల్, క్లబ్ హౌస్, జిమ్, హోం థియేటర్, RO వాటర్, సోలార్ వాటర్ తదితర సౌకర్యాలతో 2 & 3 BHK లగ్జరీ అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్ధం గా కలవు. ✆ 73372 43565, 94401 20033 [B-1105]

HOUSE FOR SALE

■ **Indp. Duplex** హౌస్ **HMDA Lay** out 25L to 50L. 5 KM from ఆదిబట్ల, IT కంపెనీస్, Nr. ORR, లోన్స్ B.భీమ్ రెడ్డి. 9700974808, 8885060742 [HA-8270]

■ హైదరాబాద్‌లో 12 లక్షలకే డూప్లెక్స్ ఇల్లు. సకల సౌకర్యాలు గల హౌసింగ్ సొసైటీలో ఇండ్లు, ప్లాట్లు కలవు. & 100 Ft. Govt. రోడ్డుకు కమర్షియల్ ప్లాట్లు కలవు. ప్లాట్లపై 50 వేలు డిస్కౌంట్ కొద్ది రో॥ మా॥. 8247779826. [H-693979]

LAND FOR SALE

■ "18" ఎకరాలు నాగార్జున సాగర్ ఎడమ కాలువ క్రింద 2 పంటలవరి మాగాణి భూమి హలియా టౌన్ దగ్గరలో అమ్మకమునకు కలదు. Interested Parties only. Contact: 9948854465 [H-693796]

■ **Road Facing Fencing 2 Acr, 5 Acr** land for sale in Yacharam Nandhiva naparthi, Nizampet, Pragathi Nagar Flat for Sale. 8686353486 [H-618941]

■ **100 Acres farmlands near Amangal** (Mucherla Pharma City) @ Srisailam Highway 399/- per Sqyd with Malabara Plantation & 6 Yrs Maintainance Free. 9550471625 [HA-2421]

PLOT FOR SALE

■ అతి తక్కువ పెట్టుబడితో మీ పిల్లల భవిష్యత్తుకు పది రెట్లు ఆదాయనిచ్చే శ్రీ గ్రంధం ప్లాట్లు అద్భుతమైన డెవలప్‌మెంట్‌తో బీబీనగర్, భువనగిరికి చేరువలో కలవు. 7036385239 [H-691467]

■ విజయవాడ NH-5 దగ్గర K.L. University ఎదురుగా CRDA approved Plots చ॥గ॥కు 8000/– మాత్రమే Limited Plots available. Ph: 9703552277 [H-693795]

■ ఇల్లు కట్టుకోవడానికి 150 గ॥ 1.49 వేలకే. షాద్‌నగర్, సంగారెడ్డి, వికారాబాద్ 7వేలకే బుకింగ్ & మిగితా 7000x20 నెలల వాయిదాలు. 9553877779 [HA-5833]

■ మౌలాలి, ఇండస్ట్రియల్ ప్లాట్ 1023 Sq.Yds నార్త్/ వెస్ట్ కార్నర్ ప్లాట్ అమ్మకానికి కలదు. సంప్ర: 9849619544. [H-693685]

■ ఇల్లు కట్టు కోవడానికి 100 గం॥ 95 వేలకే బుకింగ్ 9 వేలకే & 9000x10 నె॥ Nr. ఎయిర్ పోర్ట్ @ షాద్‌నగర్, నీయర్ సువర్ణ భూమి. ఫోన్: 9553877779 [HA-5832]

■ అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న యాదగిరి గుట్టలో సకల సౌకర్యాలుగల హైవే ఫేసింగ్ లేఅవుట్స్ లో ప్లాట్లు EMI అవకాశం (మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను. జీతం+ కమీషన్). 9949230370. [H-693978]

■ 150 గ॥ 15 వేలకే, రిజి॥ & మిగత 6500x16 నె॥ వాయిదాలు, Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్, Nr. సువర్ణ భూమి. 9505289998 [HA-5831]

■ అమరావతి రాజధానికి 5 కి.మీ. దగ్గరలో 500 గజాలు అమ్మబడును. అమరావతి టు గుంటూరు హైవే ప్రక్కన తుళ్ళూరు, తాటికొండ దగ్గర గృహ నిర్మాణానికి అనువైన ప్లాటు. ✆ 94915 86009 [B-599164]

■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/–, 8200/– మీ సొంతం. ✆ 95057 22843 [B-380]

■ **Adibatla HMDA** అప్రూవ్డ్ **All** డెవలప్‌డ్ ప్లాట్లు Near TCS, CTS, TATA ఏరోస్పేస్, BDL, Exit no-12, వండర్‌లా. 9618882020. [HA-1908]

■ గుంటూరు ఎనమదల నందు 55 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ నందు 17 లక్షలకే 2 BHK అపార్ట్‌మెంట్స్ విల్లాస్ ఓపెన్ ప్లాట్స్ కలవు. సంప్ర॥ 9642707777, 7013416216 [H-691615]

■ ముద్ర రిసార్ట్స్ రూ. 1818/–లకే చ॥ గ॥ రామోజీఫిల్మ్‌సిటీ చౌటుప్పల్ టోల్‌ప్లాజా దగ్గర శ్రీగంధం మొక్కలతో ఫాం ప్లాట్లు & రిసార్ట్స్‌లో మెంబర్‌షిప్ ఫ్రీ. సంప్ర॥ 8897318726 [HA-5839]

■ షాద్‌నగర్ టౌన్‌లో 100 గ॥ 1,50,000/– EMI (నెలకు 5 వేలు మాత్రమే) ఫ్రీ రి॥సైట్, విజిట్ సంప్ర॥ మాతృ భూమి హౌసింగ్ ప్రై లి॥ # 73/A, 2nd ఫ్లోర్ మాస్టర్ బ్లిస్ APTS శివబాగ్ కాలనీ, అమీర్‌పేట్. 8185936389, 040-40246023 [H-693845]

■ **N/E Corner Plot 1783 Sq.Yds.** with 3 Sided 40 Ft. Road for Sale at Gandi Maisamma Before ORR Suites for Apts. Cont. 9866568999. [H-691465]

Services

FOR SALE

■ మంచి రన్నింగ్‌లో ఉన్న ఫుడ్‌కోర్టు ఇంకా సరికొత్త రెస్టారెంట్ & లాడ్జి అతిసుందరమైన హయత్ నగర్ ORR జంక్షన్ హైవే బిల్డింగ్‌లో అమ్మకం. ఫోన్: 7842894515/9916222702 [H-693977]

ASTROLOGY



■ కేరళ మాంత్రిక జ్యోతిష్యం. మీ ఎటువంటి కఠిన సమస్యయైన 2 గంటలలో పరిష్కారం చూపబడును. 100% గ్యారంటీ. పండిట్ విశ్వనాధ్ భట్. 99637 51033. [V- 596944]

■ బ్రహ్మనాడి 8700 సం॥నాటి లిపి ఆధారంగా మీ బ్రొటన వేలు చూసి జాతకము పరిష్కారాలు చెప్పబడును. సోమశేఖర రెడ్డి, 3-4-376/30, బసంత్ నగర్, కాచిగూడ "X" రోడ్. ఫోన్: 9848372482 [HA-48553]

BUSINESS SERVICE



BUSINESS OFFER

■ బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9885888335. [H-693242]

■ (Govt. Regd) నెలకు అధిక సంపాదన. అగర్‌బత్తి పరిశ్రమను నెలకొల్పండి. ముడిసరుకు మేమే ఇస్తాం, తయారైనది మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. ఆర్థికంగా ఉన్నవారు Factory No. 7680885134 [H-693874]

■ సువర్ణావకాశం తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధర చెల్లించబడును. సంప్రదించండి: DSNR: 9550075465. [H-691417]

■ మీ బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థల లో తాకట్టులో ఉన్నవి, విడిపించి కొనబడును. మరియు మీ బంగారం కొనబడు ను. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595429]

■ ఆయిల్‌టిన్ కేప్స్ తయారు చేయు మిషన్లు అమ్మకం. అధిక ఆదాయం పొందండి. ముడి సరుకు ఇచ్చి తయారైనవి కొంటాం. అగ్రిమెంట్ కలదు. సంప్ర॥ RJ ఎం॥ ప్రై॥ 95818 75105 [R-213]

■ ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన ప్రముఖ కంపెనీలో పనిచేస్తూ ఆర్థిక స్వేచ్ఛ పొందుతూ & విదేశీ ప్రయాణం ఉచితం (Age: 25+) వివరాలకై 9390327842, 7013775609 [H-693970]

■ ఆయిల్‌టిన్ కేప్స్ తయారు చేయు మిషన్లు అమ్మకం. అధిక ఆదాయం పొందండి. ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం. అగ్రిమెంట్ కలదు. సంప్ర॥ బాలాజీ ఎం॥ప్రై॥ 95810 56712. [R-294]

■ ఆయిల్‌టిన్ కేప్స్ తయారు చేయు మిషన్లు అమ్మకం. అధిక ఆదాయం పొందండి. ముడి సరుకు ఇచ్చి తయారైనవి కొంటాం. అగ్రిమెంటు కలదు. సంప్ర॥ RJ ఎం॥ప్రై॥– 82978 55042. [R-265]

■ మీ ఇంట్లో ఉండి క్యాండిల్స్ తయారు చేస్తూ రోజుకి అధిక ఆదాయం పొందండి. మీరు తయారు చేసిన క్యాండిల్స్ మేమే తీసుకుంటాము. శిక్షణ ఫీజు : 500/–. 7036583788, 8790356590. [H-691658]

■ బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9550961658. [H-693246]

■ **Invest in our Business and** Earn upto 15% Benefit per Month (Running 2nd year). Contact: 9705671867. [H-693688]

HEALTH CARE



MEDICAL

■ **Wanted Exp. B.Pharmacy, D. Pharmacy,** Pharmacist & Pharma Assistants (M/F) for, fast Growing Retail Pharmacy Chain & Wanted Delivery boy Vacancy at KPHB & Hitech City. Ph: 8142003928. [H-616927]

HOME NEEDS



PEST CONTROL

■ **OM KSR Pest Control** చెదలు ప్లైఉడ్/ డోర్స్, కబోర్డ్స్, ఫర్నిచర్ నుండి పౌడర్ రాలుట 10సం॥ గ్యా॥ బొద్దింకలు, కిచెన్, స్ప్రే జెల్ Rs. 499/–.ఫోన్:9550446581, 9666566081. [H-691081]

PERSONAL CARE



OLD AGE HOME

■ కాశీలో వృద్ధాశ్రమం నెలకు 7000/– భో॥ వ॥ గంగా నది వడ్డున విశ్వనాధునికి దగ్గర కొద్ది మందికి మాత్రమే గీతాప్రచార సమితి. ఫోన్: 8897988391 [H-691037]

■ మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కి, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి మానసిక శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య భోజనం, వసతి అతి తక్కువ వ్యయంతో సేవలు. సంప్ర: 9346029991, 8520047454, 9391039990. [H-693438]

TOURS & TRAVELS



■ కాశీలో 9 రోజుల నిద్ర 7000/– మాత్రమే భో॥ వ॥ శ్రీలంక శాంభవీదేవి శక్తి పీఠం, రామాయణ యాత్ర హైదరాబాద్ to హైదరాబాద్ ఫ్లైట్ 7 రోజులు, 37,000/– భక్త సురేష్. 8897988391 [H-691038]

Wanted

■ రాఘవ ఆటో ఫైనాన్స్‌లో పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, వెహికల్ సీజర్స్ Exp 0-2 కావలెను. నాంపల్లి. 7680880500, 9100204445 [H-691466]

■ 5 & 3 స్టార్ హోటల్స్, ఫిలిం షూటింగ్ ఫంక్షన్స్, క్లబ్స్‌లో క్యాటరింగ్ బాయ్స్, డైలీ పే॥ 300-600 & కం॥ లో హెల్పర్స్, హౌస్‌కీపింగ్, టె॥కా॥. జీ: 6– 15,000/–. రూం+ భోజనం ఫ్రీ. 9515158066, 9603149512. [H-691566]

■ ఫీజు లేదు. షాపింగ్ మాల్స్, మల్టీప్లెక్స్‌లో సేల్స్ బాయ్స్ & ప్రముఖ Ltd. కం॥లో హెల్పర్స్, సూ॥వైజర్స్, ప్యాకింగ్ బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్, హౌస్‌కీపింగ్ కా॥. జీ: 9-20వేలు, ఫ్రీ రూం, మీల్స్, ESI, P.F. ఫోన్: 7995921759. [HA-7172]

■ 5 & 3 స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్/ గర్ల్స్ కావలెను. గర్ల్స్ 600–1200/– బాయ్స్ 400– 800/–, P/F టైం, రూం+ మీల్స్ స్పాట్ పేమెంట్స్. 7995280048, 8187872321 [H-693981]

■ స్పాట్ జాయినింగ్ **All Pvt** బ్యాంక్ ఏజెన్సీలలో 400 ఖాళీ పోస్టులకు M/F స్టాఫ్ కావలెను. జీతం: 19,000/–, Q: 10 to PG. అన్ని ఏరియాలకు. Ph: 9010129425, 8897051375. [H-693937]

■ స్పాట్ జాయినింగ్ జీతం: 18,000/– ప్రైవేట్ బ్యాంక్ ఏజెన్సీలకై 500 ఖాళీ పోస్టులకు M/F స్టాఫ్ కావలెను. Q:10th-P.G., All ఏరియాస్. ఫోన్: 8374091793, 9553374370. [H-693938]

■ ఓల్డ్ అల్వాల్‌లో టిషర్ట్స్ కుట్టుటకు టైలర్స్ కావలెను. ఇండస్ట్రీయల్‌లో పనిచేసినవారై ఉండాలి. ఫోన్: 9000901651/ 9676751851 [H-693625]

■ ప్రముఖ కంపెనీ సికింద్రాబాద్‌నందు పనిచేయుటకు టెలీకాలర్స్ Females కావలెను. సాలరీ +Incentives. Ph: 7799524946. [HA-1010]

■ ప్రముఖ **Delivery** కంపెనీలకై (250) మంది కా॥సెంటర్, కం॥ ఆపరేటర్, డెలివరీ బాయ్ (Bike Must) Van డెలివరీ, ప్యాకింగ్, సె॥గార్డ్స్ కావలెను. జీ: 10 to 15+ పెట్రోల్ అన్ని ఏరియాలకు. 9290902902. [H-693877]

■ డెలివరీ బాయ్స్ కావలెను. అమీర్‌పేట్, షేక్‌పేట్, హఫీజ్‌పేట్, మాదాపూర్, సికింద్రాబాద్, కొత్తపేట ఏరియాలలో పనిచేయుటకు Part Time 4AM-8AM. 7997217773, 9666661872. [H-693790]

■ అర్జంటుగా ప్రముఖ లిమిటెడ్ కం॥లకై డెలివరీ(బైకర్స్), కా॥సెం॥, HR, Admin, Acnts, కం॥ ఆపరేటర్. D/N. కా॥. Q: 10th-PG, B.Tech, MBA. జీ:Up to 20K. Ph:9666458157 [H-693873]

■ టైలరింగ్ 3 నెలల్లో నేర్పించబడును. బాగా నేర్చుకున్న వారికి మా దగ్గరనే వర్క్ ఇవ్వబడును. (M/F టైలర్స్ కావలెను) J.N.T.U. ప్రగతి నగర్. కూకట్‌పల్లి. సంప్ర: 7995322963. [H-691702]

■ తెలంగాణ వార్తలు TV చానల్‌లో టెలికాలర్స్ కావలెను. Qly: ఇంటర్/డిగ్రీ (టార్గెట్ 50 Ads) జీ॥ 10,000/– Aramysamma Temple Bus stop. 9394096141 [H-691612]

■ 100% కన్సల్టెన్సీకాదు! స్పాట్ జాయినింగ్. **MNC** కంపెనీ రిక్రూట్‌మెంట్ ఆఫీస్ మేనేజ్‌మెంట్ కై M/F, D/N, P/F, స్టాఫ్ కావలెను. Q:10th-PG,. Sal: 9K-20K. ఫోన్: 9704060937, 9704060867. [H-691030]

■ తెలుగురాష్ట్రాల్లో సరికొత్త న్యూస్‌చానల్ వీఎస్9లో పనిచేయుటకు ఆసక్తిగల యాంకర్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించండి సెల్ నెం. 9100474849 [HA-1814]

■ స్పాట్ జాయినింగ్ జీతం: 18,000/– తెలుగు కాల్‌సెంటర్ 350 ఖాళీ పోస్టులకు (only Female) స్టాఫ్ అర్జెంటుగా కావలెను. Q:10th-P.G., All ఏరియాస్. 9603525008, 8801828921. [H-691418]

■ అనుభవంగల సెక్యూరిటీ గార్డ్స్ మనికొండ, ఫిలిమ్‌నగర్, షేక్‌పేట్, జూబ్లిహిల్స్, ఏరియా లో కావలెను. చదువు SSC, జీతం: 11,000/–. ఫోన్:69996992, 7675980623, 7675980636 [HA-6842]

■ అద్భుత అవకాశం రియల్ రంగంలో **Exp** ఉన్నా లేకున్నా మీ క్రియేటివ్ మేథస్సుతో మరియు కృషితో మేనేజర్స్‌గా ఎదుగుటకు సంప్ర॥ 9246355388, 8317593389 ఒక్కకాల్ మీ జీవిత గమనాన్నే మార్చేయవచ్చు [HA-1812]

■ ప్రముఖ బ్యాంక్‌ల కొరకు లేడీ టెలీకాలర్స్ & Pickup Boy's కావలెను. Qly: 10th- డిగ్రీ మంచి జీతం+ ఇన్సెంటివ్స్ RTC 'X' రోడ్, స్పెన్సర్ ప్రక్కన సంప్ర॥ 9391325740, 8520053443 [H-691085]


■ ప్రముఖ కంపెనీకి లేడీ రిషెప్షనిస్ట్ కావలెను. Q: డిగ్రీ, కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి హిందీ, ఇంగ్లీషు మాట్లాడగల వారు కా॥ మంచి జీతం కలదు. అమీర్‌పేట్. 9985818333 [H-691704]

■ ప్రముఖ కంపెనీ కూకట్‌పల్లి నందు పనిచేయుటకు టెలికాలర్స్ Females కావలెను. జీతము+ ఇన్సెంటివ్స్. ఫోన్: 9866891916 [HA-1034]

■ ప్రముఖ కం॥ తెలంగాణలో బ్రాంచి ప్రారంభం చేయుటకు బ్రాంచి మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ కా॥ M/F, 18-32 Y, Q:12th-P.G., జీ: ట్రైనింగ్‌లో 8K-10, తరువాత 10K-20K+ వసతి+ ప్రమోషన్ (L.B.నగర్). 9032309872, 9182506076. [H-691075]

■ డైరెక్ట్ జాబ్: బాలానగర్‌లోని కార్పొరేట్ కంపెనీకై సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సె॥గార్డ్స్ వెంటనే కా॥. జీ: 12వేలు/ 8గం॥, 9000/– 8గం॥. ఫోన్: 9492494292, 8897475304. [HA-9256A]

స్వచ్ఛతకు అడుగులు



- నేటి నుంచి గ్రామీణ ప్రాంతాల్లో బేస్‌లైన్ సర్వే
- డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు నిర్వహణ
- మరుగుదొడ్లు లేని కుటుంబాల సంఖ్య తేల్చేందుకు..
- దీని ఆధారంగా మరుగుదొడ్ల సత్వర నిర్మాణానికి చర్యలు

సాక్షి, రంగారెడ్డి జిల్లా: బహిరంగ మల విసర్జన రహిత (ఓడీఎఫ్) జిల్లాగా తీర్చిదిద్దే ప్రక్రియ మరింత వేగిరం కానుంది. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న అడ్డంకులను అధిగమించేందుకు యంత్రాంగం నడుం బిగించింది. గ్రామీణ ప్రాంతంలో వాస్తవంగా ఎన్ని కుటుంబాలకు వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నాయి. ఎన్ని కుటుంబాలు క్రమం తప్పకుండా వాటిని వినియోగిస్తున్నాయి, ఎన్ని కుటుంబాలకు అసలు మరుగుదొడ్లు లేవనే అంశాలను తెలుసుకునేందుకు చర్యలు మొదలుపెట్టారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ఆధ్వర్యంలో ఈ నెల 31 నుంచి వచ్చేనెల 4వ తేదీ వరకు కుటుంబాల బేస్‌లైన్ సర్వే చేపట్టనున్నారు. సర్వేలో తేలిన విషయాలను బట్టి ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని నిర్దేశిత గడువులోగా త్వరితగతిన ప్రతి కుటుంబానికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించాలని యోచిస్తున్నారు.

పరిశుభ్ర పల్లెలు..

స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్) పథకంలో భాగంగా ప్రతి ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండాలన్నది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం. 2019 అక్టోబర్ 2 అంటే మహాత్మాగాంధీ 150వ జయంతి నాటికి పల్లెల్లో పరిశుభ్రత పరిఢవిల్లేలా చేయాలన్న సంకల్పంతో యంత్రాంగం ముందుకెళ్తోంది. అయితే క్షేత్రస్థాయిలో అక్కడక్కడా కొన్ని అడ్డంకులు, చిక్కులు ఎదురవుతున్నాయి. ఎన్ని కుటుంబాలకు అసలు వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నాయో స్పష్టమైన సమాచారం ఎవరి వద్దా లేదు. ఆయా శాఖలు చెబుతున్న లెక్కలకు.. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితుల మధ్య చాలా వ్యత్యాసం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ లోటుపాట్లకు చెక్ పెట్టేందుకు డీఆర్‌డీఏ బేస్‌లైన్ సర్వేకు శ్రీకారం చుడుతోంది. ఎంపీడీఓలు, ఉపాధి హామీ పథకం ఏపీఓల ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో సర్వే చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతి గ్రామంలోని ఇంటింటికీ తిరిగి సర్వే చేపట్టనున్నారు. తద్వారా కచ్చితమైన సమాచారాన్ని సేకరించి బహిరంగ మల విసర్జన రహిత పల్లెలుగా తీర్చిదిద్దేందుకు వీలు కలుగుతుంది.

నిర్మించుకునేలా ప్రోత్సాహం..

జిల్లా భౌగోళికంగా జీహెచ్‌ఎంసీ పరిధిలో కొంత ఉండగా.. మిగిలినదంతా గ్రామీణ ప్రాంతం. 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లా జనాభా 24.46 లక్షలు. ఇందులో 58.05 శాతం పట్టణ ప్రాంతంలో నివసిస్తుండగా.. మరో 41.95 శాతం ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఉంటున్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేలా స్వచ్ఛభారత్ మిషన్–గ్రామీణ్ ప్రోత్సహించడంతో పాటు మరుగుదొడ్డి నిర్మాణానికి అయ్యే ఖర్చును కూడా అందజేస్తున్నారు. ప్రతి యూనిట్‌కు రూ.12 వేల చొప్పున లబ్ధిదారునికి చెల్లిస్తున్నారు. ఈ మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో భరిస్తున్నాయి. అయినా, ఆశించిన స్థాయిలో కుటుంబాలు ముందుకు రావడం లేదు. బేస్‌లైన్ సర్వే ప్రకారం మరుగుదొడ్లు లేని కుటుంబాలకు అవగాహన కల్పించి నిర్మించుకునేలా ప్రోత్సహిస్తారు.

ఇప్పుడే ఎందుకు..?

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు 2012లో ఒకసారి బేస్‌లైన్ సర్వే చేపట్టారు. దీని ప్రకారం ప్రస్తుతమున్న కొత్త రంగారెడ్డి జిల్లాలోని 19 గ్రామీణ మండలాల్లో దారిద్ర్య రేఖకు దిగువన (బీపీఎల్) 1.62 లక్షల కుటుంబాలు ఉన్నట్లు లెక్క తేల్చారు. ఇందులో దాదాపు 90 వేల కుటుంబాలకు వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. అలాగే ఉన్న కుటుంబాలు పూర్తిస్థాయిలో వినియోగించడం లేదని అధికారుల దృష్టికి వచ్చినట్లు తెలిసింది. ఇవన్నీగాక అసలు మరుగుదొడ్లు లేని కుటుంబాలు కూడా వేల సంఖ్యలో ఉన్నాయన్నది బహిరంగ సత్యమే. ఇవన్నీ అంశాలను తేల్చితేనే.. ఇంకా ఎన్ని కుటుంబాలకు నిర్మించాలో స్పష్టత వస్తుంది. అంతేగాక చివరిసారిగా 2012లో బేస్‌లైన్ సర్వే నిర్వహించి ప్రస్తుతానికి ఐదేళ్లు ముగిశాయి. ఈ కాలంలో చాలా కుటుంబాలు జిల్లా నుంచి ఇతర ప్రాంతాలకు బతుకుదెరువుకు వెళ్లగా, ఇతర జిల్లాల నుంచి జిల్లాకు వలస వచ్చిన కుటుంబాలు కూడా ఉన్నాయి. ఈ కుటుంబాలకూ మరుగుదొడ్ల సౌకర్యం ఉందని కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో బేస్‌లైన్ సర్వే కీలకంగా మారనుంది.

సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి కరెంట్ కట్

బిల్లు చెల్లించకపోవడంతో విద్యుత్ సరఫరా నిలుపుదల



రాజేంద్రనగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి సంబంధించిన విద్యుత్ బకాయిలు చెల్లించకపోవడంతో బుధవారం ఉదయం విద్యుత్ సిబ్బంది విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. దీంతో కార్యాలయంలో పని చేస్తున్న సిబ్బందితో పాటు వివిధ రకాల రిజిస్ట్రేషన్‌కు వచ్చిన ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. రాజేంద్రనగర్ ఎన్ఐఆర్డీ రోడ్డులో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఉంది. కార్యాలయానికి సంబంధించిన రెండు నెలల విద్యుత్ బకాయిలు రూ.21,221 చెల్లించాలని విద్యుత్ శాఖ బిల్లు అందజేసింది. కానీ బిల్లు చెల్లించకపోవడంతో బుధవారం ఉదయం లైన్‌మెన్ డేవిడ్ విద్యుత్ సరఫరాను నిలిపేశారు. దీంతో కార్యాలయంలో ఉన్న ఇన్వర్టర్‌పై పనులను కొనసాగించారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో కార్యాలయంలో సిబ్బందితో పాటు రిజిస్ట్రేషన్‌కు వచ్చిన వారు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎస్‌టీవో నుంచి విద్యుత్ బిల్లు రావడంలో ఆలస్యం జరిగిందని.. దీంతో ఈ సమస్య నెలకొందని రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది తెలిపారు.

గణేష్ పూజల్లో ముస్లిం కుటుంబం

కందుకూరు:

గణేష్ పూజల్లో పాల్గొని ఓ ముస్లిం కుటుంబం మత సామరస్యాన్ని చాటింది. మండల పరిధిలోని నేదునూరుకు చెందిన ఎండీ అఫ్జల్ కుటుంబం బుధవారం రాత్రి కందుకూరు చౌరస్తాలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు చేసిన అనంతరం భక్తులకు ప్రసాదాలు పంచిపెట్టి మతసామరస్యాన్ని చాటారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని సన్మానించారు.



పూజలు చేస్తున్న ముస్లిం కుటుంబం

అంబేద్కర్ యూనివర్సిటీలో సెమిస్టర్ విధానం

- ఈ విద్యా సంవత్సరం నుంచే...
- సబ్జెక్టుల ఎంపికలో పూర్తి స్వేచ్ఛ విద్యార్థులకే..

చేవెళ్ల: విద్యార్థులు బాల్యం నుంచే విజ్ఞానంతో పాటు ఉపాధి అవకాశాల్ని అందిపుచ్చుకునేలా అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఈ విద్యా సంవత్సరం నుంచి సెమిస్టర్ విధానాన్ని అమలు చేస్తోందని చేవెళ్లలోని అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. కళాశాలలో ఈ సెమిస్టర్ విధానంపై బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నూతన విధానం విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని చెప్పారు. ఛాయిస్ బేస్డ్ సెమిస్టర్ విధానంలో సబ్జెక్టుల ఎంపికలో విద్యార్థికి సంపూర్ణ స్వేచ్ఛ ఉంటుందని చెప్పారు. సెమిస్టర్ విధానం వల్ల విద్యార్థికి సిలబస్ భారం తగ్గుతుందని అన్నారు. ఏడాదికి బదులు ఆరు నెలలకు ఒకసారి పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు సిలబస్ పూర్తి చేసుకునే వీలుంటుందని చెప్పారు. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో చదువుకున్న విద్యార్థులు ఎవరికీ తీసుపోరని నిరూపించేలా బోధన సాగించాలని కౌన్సిలర్లకు సూచించారు. డిగ్రీ, పీజీ అడ్మిషన్లకు సెప్టెంబర్ 7 వరకు గడువుందని తెలిపారు. డిగ్రీ, పీజీ కోర్సులకు అడ్మిషన్లు జరుగుతున్నాయని చెప్పారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు.

కలకలం!

▶ మొదటి పేజీ తరువాయి

గుప్పించారు.

ఎంపీ కవిత చెప్పినా..

ఇటీవల నిజామాబాద్ ఎంపీ, సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ఇటీవల తాండూరుకు వచ్చిన సమయంలో ఉద్యమకారులతో కలిసి మంత్రి పనిచేస్తున్నారని ప్రకటించారు. అయితే ఈ ప్రకటన చేసి నాలుగు రోజులకే పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం పట్టణంలో చర్చనీయాంశమైంది. ప్రకటనలకే ప్రభుత్వం ఉద్యమకారుల పేర్లను ప్రస్తావిస్తున్నారే తప్ప క్షేత్రస్థాయిలో వారికి సరైన గుర్తింపు ఇవ్వడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాస్తారోకో

తెలంగాణ ఉద్యమకారుడు, టీఆర్ఎస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో మైనార్టీ నాయకులు, లారీ అసోసియేషన్ నాయకులు ధర్నా నిర్వహించారు. పట్టణంలోని అలిషాన్ హోటల్ ఎదుట రాస్తారోకో చేపట్టారు. దీంతో తాండూరు – హైదరాబాద్ మార్గంలో అరగంట పాటు వాహనాలు నిలిచిపోయాయి. ధారూరులో.. టీఆర్ఎస్ పార్టీ తాండూరు పట్టణ మాజీ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఆత్మహత్య యత్నానికి పాల్పడడంపై బుధవారం రాత్రి ధారూరు పలువురు మైనార్టీలు ధర్నా నిర్వహించారు. దీంతో తాండూరు – హైదరాబాద్ ప్రధాన రోడ్డుపై వాహనాలు ఎక్కడి వక్కడే ఆగిపోయాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు ఆశం మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వంలో మైనారిటీలకు తగిన గుర్తింపు, న్యాయం జరగడం లేదన్నారు. ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ.. ధారూరు బస్టాండు వద్ద ప్రధాన రోడ్డుపై టైర్లను తగలబెట్టారు. సమాచారం అందుకున్న ఏఎస్ఐ అంజయ్య సిబ్బందితో అక్కడి చేరుకుని నిరసనకారులను చెదరగొట్టారు. అనంతరం వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.

గుట్కా స్థావరంపై పోలీసులు దాడులు

షాద్‌నగర్: నందిగామ పంచాయితీ పరిధిలోని అయ్యప్ప కాలనీలో అక్రమంగా గుట్కా తయారు చేస్తున్న గుట్కా స్థావరంపై స్థానిక ఎస్సై హరి ప్రసాద్‌రెడ్డి తన సిబ్బందితో ఆకస్మిక దాడులు నిర్వహించారు. దాడుల్లో సుమారు రూ. 20 లక్షల విలువైన గుట్కా ప్యాకెట్లు, యంత్రాలు గుర్తించినట్లు సమాచారం.

కారు ఢీకొని ఆటో డ్రైవర్ మృతి


హబీబ్ మృతదేహం

మారేడుపల్లి: నిర్లక్ష్యంగా కారు నడిపి ఓ ఆటో డ్రైవర్ మృతికి కారణమైన ఇంజినీరింగ్ విద్యార్థిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ అప్పల నాయుడు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. వెస్ట్ మారేడుపల్లి ఎల్ఐసి కాలనీకి చెందిన కౌశిక్ (19) సివిల్ ఇంజనీరింగ్ చదువుతున్నాడు. మంగళవారం అతను తన ల్యాన్సర్ కారులో వేగంగా వస్తూ గౌతమ్ స్కూల్ వద్ద రోడ్డు పక్కన ఆటోలో టిఫిన్ తింటున్న డ్రైవర్ హబీబ్‌ను ఢీ కొనడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు బాధితుడిని గాంధీ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. నిర్లక్ష్యంగా కారు నడిపిన కౌశిక్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

ఫార్మాసిటీతో భావితరాలకు తీరని నష్టం

కందుకూరులో ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ● హాజరైన సబితారెడ్డి, కోదండరెడ్డి, ఆచారీ తదితరులు


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ హోంమంత్రి సబితారెడ్డి

కందుకూరు: ఫార్మా సిటీతో భావితరాలకు తీరని నష్టమని, పార్టీలకు అతీతంగా అందరూ ఏకమై ప్రభుత్వంపై పోరాటం చేసి ఫార్మా కంపెనీల ఏర్పాటును అడ్డుకోవాలని ప్రతిపక్ష పార్టీలు తీర్మానించాయి. బుధవారం మండల కేంద్రంలోని సామ నర్సింహారెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఫార్మాసిటీని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కృష్ణనాయక్, ఏ–బ్లాక్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి ఆధ్వర్యంలో అన్ని పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ హోంమంత్రి సబిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఫార్మాసిటీ ఏర్పాటును అడ్డుకునేలా జెండాలు పక్కకు పెట్టి ఒక్కటే ఎజెండాతో పోరాడదామన్నారు. గజ్వేల్‌లో తన్ని తరిమేస్తే ఈ ప్రాంతానికి ఫార్మాసిటీని సీఎం కేసీఆర్ తరలించారన్నారు. భూసేకరణ చట్టం ప్రకారం కాకుండా తక్కువ ధరకు భూములు బలవంతంగా గుంజుకుని రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.కోదండరెడ్డి మాట్లాడుతూ ఫార్మాసిటీ ఏర్పాటుతో 70కిలోమీటర్ల మేర కాలుష్యంతో విధ్వంసం జరుగుతుందన్నారు. పర్యావరణ అనుమతులు లేవని..చట్టం ప్రకారం భూసేకరణ జరగలేదన్నారు. మేడిపల్లిలో సెప్టెంబర్ 7న ఆల్ పార్టీ సమావేశం పెట్టి ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకునేలా రైతుల్ని సంసిద్ధుల్ని చేస్తామని చెప్పారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆచారి మాట్లాడుతూ ఫార్మాసిటీ పెట్టడం అంటే అణుబాంబుని నెత్తిన పెట్టినట్లేనన్నారు. ఉత్తర తెలంగాణలో వ్యవసాయ, ఉద్యాన, గిరిజన, ఆరోగ్య యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తూ ఈ ప్రాంతంలో ఫార్మా కంపెనీలు పెడుతూ దక్షిణ తెలంగాణపై ఉన్న కక్షను సీఎం కేసీఆర్ తీర్చుకుంటున్నాడన్నారు. సమావేశంలో జెడ్పీలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ ఏనుగు జంగారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, ఎంపీపీ అశోక్‌గౌడ్, టీడీపీ జిల్లా నాయకుడు రాంచంద్రారెడ్డి, సీపీఎం జిల్లా నాయకుడు డి.రాంచందర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భూములు కోల్పోయిన రైతులు, ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఫార్మా ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు, గ్రామాల్లో పర్యటించి ప్రజల పక్షాన నిలబడి పోరాటాలని పిలుపునిచ్చారు.

మమతల పాఠాలు!

అమ్మతనం కమ్మదనానికి ప్రతిరూపం ఆమె.. కన్నతల్లిలా చిన్నారుల ఆలనాపాలనా చూసి, ఆప్యాయతానురాగాలను పంచిన మాతృమూర్తి ఆమె.. చక్కటి పౌష్టికాహారం అందించి, వారు ఆరోగ్యంగా ఉండేందుకు టీకాలు ఇప్పించి సొంత పిల్లల్లాగానే ఆదరణ చూపించి ఔన్నత్యాన్ని చాటారు. నెల రాగానే జీతం డబ్బులు తీసుకుని నామమాత్రపు విధులు నిర్వర్తించకుండా తన విధ్యుక్త ధర్మాన్ని వందశాతం పరిపూర్ణంగా నిర్వర్తించడంతో ఆమెను జాతీయస్థాయి పురస్కారం వరించింది. తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా ఎంపికై జిల్లా కీర్తిని చాటిన కడారి మల్లమ్మ నేడు ఢిల్లీలో కేంద్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి మేనకా గాంధీ నుంచి పురస్కారం అందుకోనున్న సందర్భంగా ప్రత్యేక కథనం.. – ఇబ్రహీంపట్నం / ఇబ్రహీంపట్నంరూరల్


అంగన్‌వాడీ కేంద్రానికి రంగులు అద్దుతూ..



అంగన్‌వాడీ కేంద్రం

ఇబ్రహీంపట్నం మండలం మంగల్‌పల్లికి చెందిన కడారి మల్లమ్మ అంగన్‌వాడీ టీచర్‌గా 2001 నుంచి విధులు నిర్వర్తిస్తున్నారు. బీఏస్సీ పూర్తి చేసిన మల్లమ్మ.. సమాజానికి ఏదైనా సేవ చేయాలనే ఉద్దేశంతో అంగన్‌వాడీ టీచర్‌గా ఉద్యోగాన్ని ఎంచుకున్నారు. నాటి నుంచి ఆమె మంగల్‌పల్లిలో బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందిస్తున్నారు. మాతా, శిశు మరణాలు జరగకుండా ఎన్నో జాగ్రత్తలు వహిస్తున్నారు. ఐదుగురు చిన్నారులతో ప్రారంభమైన అంగన్‌వాడీ కేంద్రంలో ప్రస్తుతం 22 మంది పిల్లలున్నారు. ఇంటింటికీ తిరిగి చిన్నారులను అంగన్‌వాడీకి పంపించాలని ఆమె శ్రమ ఫలితంగానే చిన్నారుల సంఖ్య 22కు చేరింది. అంగన్‌వాడీ కేంద్రంలో మౌలిక వసతులు కల్పించి చిన్నారులకు ఆటా పాటలు, మాటలు నేర్పించాలని దాతల సహకారంతో వంట సామగ్రి, కుర్చీలు, టేబుల్, ఫ్యాన్లు, ప్లేట్లు, గ్లాసులను సమకూర్చారు మల్లమ్మ. ప్రస్తుతం 15 మంది బాలింతలు, 15 మంది గర్భిణులకు పౌష్టికాహారం అందుతోంది కేంద్రంలో.

వినూత్న పద్ధతులు అవలంబించి..

అంగన్‌వాడీకి పిల్లలు వచ్చేందుకు వైవిధ్యభరిత పద్ధతులను అవలంబించిన మల్లమ్మ.. మంచి ఫలితాలను సాధించారు. 17 ఏళ్లలో సుమారు 466 మంది పిల్లలను ప్రాథమిక విద్య కోసం పాఠశాలల్లో చేర్పించారు. తెలుగు, ఆంగ్ల అక్షరాలు చదవడం, రాయడం నేర్పించారు. ప్రాథమిక స్థాయిలో నేర్చుకోవాల్సిన వాటిని పిల్లలకు బోధించారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు 60కి పైగా చేయించారు. బాల్య వివాహాలు చేయకుండా అవగాహన కల్పించారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి సలిపారు. ఇదే గ్రామంలో మూడో కాన్పులో ఆడబిడ్డ పుట్టిందని తల్లిదండ్రులు అమ్మబోతుంటే వారికి కౌన్సెలింగ్ ఇచ్చి.. ఆ చిన్నారిని చక్కగా చదివించి ప్రాథమిక పాఠశాలలో చేర్పించిన ఘనత మల్లమ్మది. చిన్నారులకు సరైన సమయంలో టీకాలు వేయించడంతో పాటు ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేయడంలో తనకు సాటి లేరని నిరూపించారామె. 2015లో రాష్ట్ర ప్రభుత్వం ఆమెను ఉత్తమ అంగన్‌వాడీ అవార్డును అందజేసింది.

17 ఏళ్ల కృషి ఫలితంగానే..

సామాజిక సేవా దృక్పథంతో 17 ఏళ్లుగా కృషి చేస్తున్నా. దీని ఫలితంగానే అవార్డు వచ్చిందని భావిస్తున్నా. అంగన్‌వాడీలో ఉండే పిల్లలందరూ నా పిల్లలుగానే చూసుకుంటా. దాతలకు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులకు, గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు. అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉంది.

– మల్లమ్మ, అంగన్‌వాడీ టీచర్

ప్రక్షాళన.. మరోసారి

▶ మొదటి పేజీ తరువాయి

చేశారు. రికార్డుల మార్పులు, చేర్పులను రైతుల సమక్షంలోనే చేపట్టాలని నిర్ణయించిన సీఎం.. గ్రామ, మండల, జిల్లాస్థాయిలో 'రైతు సమన్వయ సమితి'లను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. గ్రామ స్థాయిలో 15 మంది, మండల, జిల్లా స్థాయిలో 24 మంది సభ్యుల చొప్పున, రాష్ట్ర స్థాయిలో 42 మంది సభ్యులతో కమిటీలను వేయాలని ఆదేశించారు. దీనికి అనుగుణంగా కమిటీల నియామకంపై జిల్లా యంత్రాంగం కసరత్తు మొదలు పెట్టింది. ఈ కమిటీల నియామక ప్రక్రియ స్థానిక ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణలో జరపాలని నిర్దేశించారు. దీంతో సోమవారం రాత్రి మంత్రి మహేందర్‌రెడ్డి అధికార పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో తన నివాసంలో రైతు సమన్వయ సమితిల ఏర్పాటు, భూ రికార్డుల ప్రక్షాళనపై చర్చించారు. కాగా, గురువారం జిల్లా కలెక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్న సీఎం.. భూ రికార్డుల ప్రక్షాళన, కుదింపునకు సంబంధించి దిశా నిర్దేశం చేయనున్నారు.

పట్టణ మండలాలు మినహా..

వ్యవసాయేతర భూములు ఎక్కువగా ఉన్న శేరిలింగంపల్లి, హయత్‌నగర్, సరూర్‌నగర్ మండలాలను రికార్డుల ప్రక్షాళన నుంచి మినహాయించాలని జిల్లా యంత్రాంగం ప్రాథమికంగా నిర్ణయించింది. రాజేంద్రనగర్ మండలం కూడా పట్టణ ప్రాంతంగా మారినప్పటికీ కొన్ని గ్రామాల్లో ఇంకా వ్యవసాయ భూములు ఉన్నందున.. రికార్డుల ప్రక్షాళన, సర్వే చేపట్టాలని భావిస్తోంది. వచ్చే ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎకరాకు రూ.8వేల చొప్పున పెట్టుబడి రాయితీ ఇవ్వాలని నిర్ణయించిన సర్కారు.. ఆలోపు రికార్డులు సరిదిద్దే ప్రక్రియ పూర్తి చేసేలా షెడ్యూల్‌ను ఖరారు చేసింది.

604 రెవెన్యూ గ్రామాల్లో...

జిల్లా వ్యాప్తంగా ఉన్న 604 రెవెన్యూ గ్రామాల్లో (మినహాయించిన మండలాలు తప్ప) రికార్డుల సవరణ జరుగనుంది. ఈ క్రమంలో సెప్టెంబర్ 1వ తేదీ నుంచి పదో తేదీ వరకు గ్రామ, మండల రైతు సమన్వయ సమితుల నియామకం చేపడతారు. 11 నుంచి 14వ తేదీ వరకు ఈ సమితుల గ్రామ, మండల సమావేశాలు జరుగుతాయి. 15వ తేదీ నుంచి గ్రామసభలు నిర్వహిస్తారు. ఆ తర్వాత 90 రోజుల్లో రికార్డుల ప్రక్షాళన పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. కాగా, రైతు సమన్వయ సమితిలో మూడో వంతు సభ్యులుగా మహిళలకు ప్రాతినిథ్యం కల్పించాలని స్పష్టం చేసింది. సభ్యులు విధిగా గ్రామంలో నివసించేవారేగాకుండా రైతులనే నియమించాలని తేల్చిచెప్పింది. ఈ సభ్యుల సమక్షంలో రికార్డుల పరిశీలన, భూముల హక్కుదారుల గుర్తింపు జరుగనుంది. అయితే, వివాదాస్పద భూముల జోలికి వెళ్లవద్దని ప్రభుత్వం స్పష్టం చేసింది. సమస్యాత్మక భూములను రెండో దశలో పరిశీలించాలని నిర్దేశించింది.

పెన్షన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయాలి

సాక్షి, రంగారెడ్డి జిల్లా: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ని రద్దు చేయాలన్న డిమాండ్‌తో సెప్టెంబర్ 1న తలపెట్టిన పెన్షన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు యూఎస్‌పీసీ నాయకులు అంజనేయులు, ఈ.గాలయ్య, సత్యనారాయణ గౌడ్, సుధాకర్, రామలింగం, ప్రతాప్, భిక్షపతి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కలెక్టరేట్ ఎదుట చేపట్టే ధర్నాలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

హలో సాక్షి..
చేవెళ్ల: 9866507624
మొయినాబాద్: 9705444295
మొయినాబాద్‌రూరల్:
9849645874
శంకర్‌పల్లి: 9985222610
షాబాద్: 9989312826

సాక్షి
రంగారెడ్డి
గురువారం | ఆగస్టు | 31 | 2017

మన చేవెళ్ల





చేవెళ్ల మండలంలోని ఊరెళ్ల గ్రామంలో వర్షపు నీరు నిలిచి రోడ్డు బురదమయంగా మారుతోంది. దీంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9866507624

మూణ్నాళ్ల ముచ్చట

- నిరుపయోగంగా నిరీక్షణ భవనం
- ఇబ్బందులు పడుతున్న గర్భిణులు
- పట్టించుకోని వైద్యాధికారులు

మొయినాబాద్: ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవ నిరీక్షణ భవనం నిరుపయోగంగా మారింది. ప్రారంభించిన మూణ్నాళ్లకే భవనానికి తాళం వేశారు. మొయినాబాద్ మండల కేంద్రంలో ప్రసవానికి ఆస్పత్రికి వచ్చే గర్భిణులకు ప్రత్యేకంగా భవనం ఏర్పాటు చేయాలని నాలుగు సంవత్సరాల క్రితం అప్పటి కలెక్టర్ వాణిప్రసాద్ అధికారులకు సూచించారు. సిబ్బందికోసం నిర్మించిన క్వాటర్స్‌లో ఒక భవనానికి మరమ్మతులు చేసి ప్రసవ నిరీక్షణ భవనం ఏర్పాటు చేసేందుకు రూ.3 లక్షల నిధులు సైతం మంజూరు చేశారు. దీంతో అప్పట్లో మరమ్మతులు చేసి ప్రసవ నిరీక్షణ భవనం ఏర్పాటు చేశారు. దానిని అప్పటి కలెక్టర్ ప్రారంభించారు. కానీ ప్రస్తుతం ఆ భవనం నిరుపయోగంగా మారింది. ప్రారంభించిన కొంత కాలానికే దాన్ని ఉపయోగించకుండా వదిలేశారు.

ఇబ్బందులు పడుతున్నారు..

ఆస్పత్రికి ప్రసవం కోసం వచ్చినవారిని జనరల్‌వార్డులోనే ఉంచుతున్నారు. దీంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఆస్పత్రి వైద్యాధికారులు సైతం స్పందించడంలేదు. అధికారుల నిర్లక్ష్యంతో రోగులు ఇబ్బందులకు గురవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉన్న గదులకు తాళం వేస్తున్నారని మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రసవ నిరీక్షణ భవనాన్ని ఉపయోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.



పీహెచ్‌సీలో నిరుపయోగంగా ఉన్న ప్రసవ నిరీక్షణ భవనం

న్యూస్ బాక్స్

చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు

శంకర్‌పల్లి: బక్రీద్ పండుగ సందర్భంగా శంకర్‌పల్లి పోలీసులు చెక్‌పోస్టువద్ద, మార్కెట్ యార్డులో బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఎస్ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన పశువులను ఎక్కడికి తరలిస్తున్నారనే వివరాలను అడిగితెలుసుకున్నారు. మార్కెట్‌లో పశువులను కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా పట్టీలు చూపించాలని అలా కాకుండా పశువులను తరలిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.



వివరాలు తెలుసుకుంటున్న ఎస్‌ఐ క్రాంతికుమార్

తట్టు, రుబెల్లా టీకాలు తప్పనిసరి

మొయినాబాద్ రూరల్: ప్రతి విద్యార్థికి తట్టు, రుబెల్లా టీకాలు వేయించాలని సర్పంచ్‌ల సంఘం జిల్లా కార్యదర్శి సత్యనారయణ అన్నారు. మండలంలోని తోలుకట్ట జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు తట్టు, రుబెల్లా టీకాలను వేశారు. ఆయన మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యంపై ప్రభుత్వం తట్టు రెబెల్లా టీకాలను వేయిస్తుందన్నారు.



టీకాలు వేస్తున్న ఏఎన్‌ఎంలు

అమ్డాపూర్‌లో..

తట్టు, రుబెల్లా వ్యాధులను నిర్మూలించేందుకు టీకాలు వేయించాలని సర్పంచ్ కొళ్ల సిద్దయ్య పేర్కొన్నారు. మండలంలోని అమ్డాపూర్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలివేలు మంగ ఆధ్వర్యంలో టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ సత్యలింగం గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహాచారి, బుచ్చయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి

శంకర్‌పల్లి: కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనే ఉద్దేశంతో వచ్చే నెల 1న సామూహిక సెలవుపెట్టి నిరసన వ్యక్తం చేయనున్నట్లు సీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎండీ.తాహేర్‌అలీ, టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, టీపీయూఎస్ మండల అధ్యక్షుడు శ్రీను తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం మండల విద్యాధికారి సయ్యద్‌అక్బర్‌కు సామూహిక సెలవుపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1న సీపీఎస్ విధానం అమలుకావడం చేత ఆ రోజున ఖిలాఫత్ డేగా పాటించి ఉపాధ్యాయులందరూ నల్లబ్యాడ్జిలతో శంకర్‌పల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని పిలువునిచ్చారు. వినతి పత్రం సమర్పించిన వారితో సీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునీర్‌పాషా, సుదర్శన్, దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

షాబాద్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేశారు. మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ పద్మావతికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది లక్ష్మిదేవి, రాజేందర్‌రెడ్డి, రవి, ప్రభాకర్, శ్రీను, సుగుణ, శ్రీలక్ష్మి, నర్సింలు, ఎల్లయ్య, చారి, అజీజ్ తదితరులున్నారు.



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

వినతి..

మండలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు బందయ్య, లక్ష్మణ్ పేర్కొన్నారు. ఎంఈఓ గోపాల్‌కు వినతి పత్రం అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ యాదవ్ హాజరవుతున్నట్లు చెప్పారు.

విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలి

ఎంపీడీఓ పద్మావతి

షాబాద్: ఉపాధ్యాయులు విద్యాబోధనను మెరుగుపర్చుకోవాలని ఎంపీడీఓ పద్మావతి, సీతారాంపూర్ సర్పంచ్ దప్పు మాధవియాదయ్య పేర్కొన్నారు. మండలంలోని సీతారాంపూర్ పాఠశాలను బుధవారం వారు సందర్శించారు. విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన, గుణాత్మక విద్యను అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు అనుగుణంగా ఉపాధ్యాయులు ముందుకు సాగాలని చెప్పారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు రాజేందర్, శ్రీను, రవి, సుధాకర్ తదితరులున్నారు.



విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ఎంపీడీఓ పద్మావతి

లోకల్ వాయిస్

బీటీ రోడ్డు వేయాలి



షాబాద్ మండలంలోని కుమ్మరిగూడ గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా బురదమయంగా మారింది. ఎన్నిసార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు చెప్పిన పట్టించుకోవడం లేదు. వర్షం పడితే ఈరోడ్డుపై ద్విచక్రవాహనాలు, ఆటోలు వెళ్లడానికి ఇబ్బందిగా మారింది. ఈరోడ్డును బీటీ రోడ్డుగా మారుస్తామని పలుమార్లు హామీలు ఇచ్చారు. కానీ ఇప్పటివరకు రోడ్డుపై పడిన గుంతలను కూడ పూడ్చడంలేదు.

– ఇంద్రమ్మ కుమ్మరిగూడ

అందుబాటులో ఉండాలి



రైతులకు అందుబాటులో ఉండే విధంగా వ్యవసాయ కార్యాలయం ఏర్పాటు చేయాలి. చాలా మంది పనుల నిమిత్తం తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాలకు వస్తుంటారు. మండల పరిషత్ ఆవరణలో ఖాళీగా ఉన్న మహిళ సంఘం భవనంలోకి వ్యవసాయ కార్యాలయం ఏర్పాటు చేసేందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలి.

– విక్రంరెడ్డి ఎల్వర్తిగ్రామం, శంకర్‌పల్లి

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో

చంపాలని చూస్తున్నారు..

• భర్త, అత్తపై మహిళ ఫిర్యాదు

బంజారాహిల్స్: భర్తతో పాటు అత్త తనను హత్య చేయడానికి ప్రయత్నిస్తోందని ఓ మహిళ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం మేరకు.. స్థానిక వెంకటేశ్వరనగర్‌కు చెందిన హరితకు శంకర్‌తో గత ఏడాది ఏప్రిల్ 27న వివాహం జరిగింది. పెళ్లి సమయంలో ' రూ.10 లక్షల నగదు, 15 తులాల బంగారం, ఇంటి సామాగ్రి కానుకగా ఇచ్చారు. పెళ్లి జరిగిన మూడు నెలల నుంచే శంకర్‌తో అతడి తల్లి జన్నిబాయి హరితను వేధిస్తున్నారు. అదనపు కట్నం తేవాలంటూ కొట్టడమే కాకుండా గత ఏడాది జూలైలో దిండు ముఖంపై పెట్టి హత్య చేసేందుకు ప్రయత్నించినట్లు తెలిపింది. రెండు రోజుల క్రితం మంగళసూత్రంతో భర్త, అత్త కలిసి ఉరి బిగించి హత్య చేసేందుకు యత్నించగా, వారి నుంచి తప్పించుకుని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. శంకర్, జన్నిబాయిలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హుక్కా సెంటర్ యజమానిపై కేసు

బంజారాహిల్స్: నిబంధనలకు విరుద్ధంగా మైనర్లకు హుక్కా సరఫరా చేస్తున్న నిర్వాహకులపై బంజారాహిల్స్ పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. బంజారాహిల్స్ రోడ్ నెం. 10లో కప్పా బిస్ట్రో కాఫీ షాప్ హుక్కా సెంటర్‌లో మంగళవారం రాత్రి మైనర్లకు హుక్కా సరఫరా చేస్తున్నట్లు సమాచారం అందడంతో ఎస్ఐ హరిందర్ దాడులు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా హుక్కా సరఫరా చేస్తున్నట్లు గుర్తించిన పోలీసులు సెంటర్ యజమాని సంజయ్, భాగస్వామి వినయ్, క్యాషియర్ దుర్గాప్రసాద్‌లపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు.

పుణ్యం వస్తుందని..

వినాయకుడి లడ్డూల చోరీ

బంజారాహిల్స్: పుణ్యం వస్తుందని వినాయకుడి చేతిలో ఉంచిన లడ్డూలు ఎత్తుకెళ్తున్న సంఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. జూబ్లీహిల్స్ రోడ్ నెం. 5లోని దుర్గాభవానీనగర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడి చేతిలో ఉన్న లడ్డూ అదృశ్యం కావడంతో మండప నిర్వాహకులు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు దొంగిలించిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా గణపయ్య చేతితో ఉన్న లడ్డూను దొంగిలిస్తే అరిష్టాలు పోతాయని చెప్పడంతో అవాక్కయ్యారు. తాజాగా బాబునాయుడునగర్ చర్చి గల్లీలో ఏర్పాటు చేసిన వినాయకుడి చేతిలో నుంచి లడ్డూ చోరీకి గురైంది. బైక్ దొంగిలించిన ఓ వ్యక్తి అదే బైక్‌పై వినాయకుడి లడ్డూ తీసుకొని పరారవుతుండగా స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. వెస్ట్‌జోన్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో గత నాలుగు రోజులుగా ఎనిమిది ప్రాంతాల్లో లడ్డూలు చోరీకి గురయ్యాయి.



ఆల్ టైం రికార్డ్

లక్ష 'డబుల్ ఇళ్లకు' టెండర్ నోటిఫికేషన్

రూ.8,225 కోట్ల వ్యయం

ఒక్కరోజే 31,704 ఇళ్లకు టెండర్లు

జీహెచ్ఎంసీ రికార్డు

సాక్షి, సిటీబ్యూరో: ఈ ఆర్థిక సంవత్సరం (2017–18) లోగా లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా జీహెచ్ఎంసీ... లక్ష ఇళ్ల నిర్మాణానికి టెండర్ల ప్రక్రియను పూర్తి చేసింది. బుధవారం ఒక్క రోజే 31,704 టెండర్లను ఆహ్వానించడం ద్వారా రికార్డు సృష్టించింది. మొత్తం ఇళ్లలో 37 బస్తీల్లో చిన్న/రేకుల ఇళ్లలో ఉంటున్న వారికి తిరిగి అక్కడే కొత్తగా 8, 486 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించనున్నారు. మిగతా వారికి గ్రేటర్‌లోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నారు. ఇందుకు అవసరమైన 668 ఎకరాల భూములు జీహెచ్ఎంసీకి అప్పగించడంలో ఆయా జిల్లాల కలెక్టర్లు, జీహెచ్ఎంసీ ఎస్టేట్స్ అడిషనల్ కమిషనర్ విశేష కృషి చేశారు. గ్రేటర్ బస్తీల్లో ప్రజలు తమ ఇళ్లను ఖాళీ చేసేలా ఒప్పించడంలో జీహెచ్ఎంసీ కమిషనర్ వివిధ మార్గాల ద్వారా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

దీపావళి నుంచి గృహ ప్రవేశాలు..

ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఇళ్లలో సింగం చెరువుతండాలోని 196 ఇళ్ల నిర్మాణం దీపావళినాటికి పూర్తి కాగలదని అధికారులు భావిస్తున్నారు. అనంతరం ఎరుకల నాంచారమ్మ బస్తీలోని ఇళ్ల నిర్మాణం పూర్తివుతుందని తెలిపారు.

ఇదీ పరిస్థితి

స్థల సేకరణ	: 668 ఎకరాలు
ప్రదేశాలు	: 109
టెండర్లు పూర్తయిన స్థలాలు	: 80
టెండర్లు పూర్తయిన ఇళ్లు	: 50, 132
పరిశీలనలో ఉన్న స్థలాలు	: 08
పరిశీలనలో ఉన్న ఇళ్లు	: 9,388
టెండర్లు దాఖలైన స్థలాలు	: 12
టెండర్లు దాఖలైన ఇళ్లు	: 8,776
తాజాగా టెండర్లు పిలిచిన స్థలాలు	: 09
తాజాగా టెండర్లు పిలిచిన ఇళ్లు	: 31,704
నిర్మాణం జరుగుతున్న ప్రాంతాలు	: 40
నిర్మాణం జరుగుతున్న ఇళ్లు	: రూ. 27,734
లక్ష ఇళ్ల నిర్మాణ వ్యయం	:రూ. 8,225 కోట్లు

వడివడిగా టెండర్లు..

గత జూన్ నాటికి కేవలం 16,510 ఇళ్లకు మాత్రమే టెండర్లు పూర్తి కాగా, మున్సిపల్ మంత్రి కేటీఆర్ ఆదేశాలతో గడిచిన రెండున్నర నెలల్లోనే టెండర్ల వేగం పెంచారు.

నిబంధనల్లో మినహాయింపులు..

లక్ష డబుల్ ఇళ్లు నిర్మించాలనే లక్ష్యంతో భవన నిర్మాణ నిబంధనల్లోనూ మినహాయింపులు ఇచ్చారు.

- 14 అంతస్తుల వరకు ప్లాట్ విస్తీర్ణం 2000 చ.మీ. నుంచి 1000 చ.మీ.కు తగ్గింపు
- సెట్‌బ్యాక్ 13 మీ. నుంచి 6 మీ.కు తగ్గింపు
- పార్కింగ్ ప్రదేశం 33 నుంచి 15 శాతానికి తగ్గింపు



అంచనా వ్యయం..

స్థల లభ్యతను బట్టి 3,5, 9 అంతస్తులుగా నిర్మించనున్నారు.

జీ+3 అంతస్తులు : రూ. 7 .00 లక్షలు
జీ+ 5 అంతస్తులు : రూ. 7.75 లక్షలు
జీ+9 అంతస్తులుగా : రూ. 7.90 లక్షలు

- ఒక్కో ఇంటికి రూ. 7 లక్షల వంతున, సదుపాయాల కల్పనకు రూ. 75,000 వంతున మొత్తం రూ. 7.75 లక్షలు రాష్ట్రప్రభుత్వం కేటాయిస్తుంది. మిగతా నిధులను జీహెచ్ఎంసీ భరించాలి.

దేశానికే ఆదర్శంగా..

560 చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు గదులు, రెండు టాయిలెట్లు, కిచెన్, హాల్‌తో నిరుపేదలకు ఉచితంగా ఇళ్లను నిర్మించి ఇవ్వడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సష్టించింది. కొన్ని ప్రాంతాల్లో తొమ్మిది అంతస్తులు, ఐదు అంతస్తులు, మూడు అంతస్తుల్లో ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో చేపట్టిన ఈ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పథకాన్ని కేరళ, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నాయి.

మోడల్‌గా ఐడీహెచ్ కాలనీ..

బోయిగూడ ఐడీహెచ్ కాలనీలో 396 డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించడం ద్వారా జీహెచ్ఎంసీ దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఢిల్లీలో ఐఏఎస్ క్వార్టర్ల కన్నా ఐడీహెచ్ కాలనీ ఇళ్లు బాగున్నాయని స్వయంగా రాష్ట్ర గవర్నర్ ప్రశంసించడం, ఇప్పటికీ ప్రతి నెలా ఏదో ఒక ప్రాంతం, రాష్ట్రం నుండి ప్రతినిధి బృందం ఈ కాలనీని సందర్శించడంతో ప్రత్యేకంగా గుర్తింపు పొందింది.

ఇదీ ఐడీహెచ్ కాలనీ చిత్రం

మొత్తం ఇళ్లు	: 396
బ్లాకులు : 33 (జీ ప్లస్ 2 చొప్పున)	
నిర్మాణ వ్యయం (ఒక్కో ఇంటికి)	: రూ. 7.90 లక్షలు
మొత్తం నిర్మాణ వ్యయం:	రూ. 31.28 కోట్లు
మౌలిక సదుపాయాలకు:	రూ.5.26 కోట్లు
మొత్తం ప్రాజెక్టు వ్యయం:	రూ. 36. 54 కోట్లు
కాంట్రాక్టర్లకు స్థలం అప్పగించింది:	18 డిసెంబర్ 2014
కాలనీ ప్రారంభోత్సవం :	16 నవంబర్ 2015

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి

కడ్తాల్: యూత్ కాంగ్రెస్ బలోపేతానికి ప్రతీ కార్యకర్త క్రమశిక్షణతో కష్టపడి పని చేయాలని డీసీసీ అధికార ప్రతినిధి గూడురు శ్రీనివాస్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జి పుస్తకాల రాహుల్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో, కడ్తాల్ పట్టణ యువజన కాంగ్రెస్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గండికోట మహేశ్, ఉపాధ్యక్షుడిగా టి. మహేశ్, కార్యదర్శులుగా ఓ.మహేశ్, ఎం.మహేశ్, సోషల్ మీడియా ఇంచార్జిగా శివలతో పాటు 50మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీల సభ్యులు పార్టీ కోసం క్రమశిక్షణతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సీహెచ్ వెంకటేశ్, గురిగళ్ల లక్ష్మయ్య, పట్టణ అధ్యక్షుడు యాదయ్యగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హీరాసింగ్, పార్టీ పార్లమెంటరీ ఇంచార్జిలు జహంగీర్‌బాబా, ఎల్ఎన్‌రెడ్డి, ఇక్బాల్, యాదగిరి, నాయకులు వెంకటరమణ, అజ్గర్‌అలీ, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

రైతుల అంగీకారం మేరకే భూములు తీసుకోవాలి

జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన జేఏసీ

యాచారం: ఫార్మాకు తీసుకునే భూములను రైతుల అంగీకారం మేరకే సేకరించాలని రంగారెడ్డి జిల్లా జేఏసీ చైర్మన్ వెదిరె చల్మారెడ్డి పేర్కొన్నారు. బలవంత భూసేకరణ నిలిపేయాలని బుధవారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ సుందర్ అబ్నార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫార్మా భూసేకరణ పూర్తిగా రియల్ వ్యాపారంగా మారిందన్నారు. అధికారులు రైతులను బెదిరించి భూములు తీసుకుంటున్నారని తెలిపారు. గ్రామాలకు కిలోమీటర్ దూరం నుంచి భూములు తీసుకోవాలని కోరారు. కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు లేకుండా ప్రభుత్వం ఎలా ఫార్మాను ఏర్పాటు చేస్తుందని ప్రశ్నించారు. ఫార్మాకు తీసుకునే భూములకు అన్ని మండలాల్లో ఒకే రకమైన ధరను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



జేసీకి వినతిపత్రం అందజేస్తున్న చల్మారెడ్డి, కిషన్ నాయక్ తదితరులు

బెదిరింపులకు పాల్పడుతున్న విద్యార్థుల అరెస్టు



వినయ్‌కుమార్, ప్రవీణ్

మలక్‌పేట: ఫేస్‌బుక్ ద్వారా పరిచయమైన యువతిని బ్లాక్‌మెయిల్ చేస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్న ఇద్దరు విద్యార్థులను మలక్‌పేట్ పోలీసులు అరెస్టు చేశారు. డీఐ గుజ్జ రమేష్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కరీంనగర్ జిల్లా, హవెలి గ్రామానికి చెందిన శ్రీపతి వినయ్‌కుమార్ బీటెక్ చదువుతున్నాడు. అదే గ్రామానికి చెందిన ప్రవీణ్ ఎంసీఏ చదువుతున్నాడు. వినయ్‌కు సలీంనగర్‌కు చెందిన యువతితో ఫేస్‌బుక్ ద్వారా పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో అతను యువతి ఫోన్‌నంబర్ తీసుకున్నాడు. అనంతరం ఇద్దరూ కలిసి ఆమె ఫోటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడతామంటూ బెదిరింపులకు దిగారు. ఈనెల 23న మలక్‌పేట ఆర్టీఏ కార్యాలయం వద్ద 16 గ్రాముల బంగారం గొలుసు నుతీసుకున్నారు. గొలుసు కన్పించకపోవడంతో యువతి తల్లిదండ్రులు నిలదీయగా ఆం దోళన చెందిన బాధితురాలు గొలుసు తిరిగి ఇవ్వాలని వారి కోరింది. అయితే రూ. 50 వేలు ఇస్తే, గొలుసు ఇస్తామని వేధించడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. డీఐఎస్పై శివశంకర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితులను అదుపులోకి తీసుకుని వారి నుంచి బంగారం గొలుసు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

చిరంజీవి బ్లడ్ బ్యాంక్ వద్ద బాంబ్ స్క్వాడ్ తనిఖీలు

బంజారాహిల్స్: చిరంజీవి బ్లడ్ బ్యాంక్ సమీపంలోని వినాయక మండపం వద్ద గత పది రోజులుగా అనుమానాస్పదంగా పార్కింగ్ చేసిన బైక్‌ను బాంబ్‌స్క్వాడ్ తనిఖీ చేసింది. జూబ్లీహిల్స్ రోడ్ నెం. 1లోని చిరంజీవి బ్లడ్‌బ్యాంక్ వద్ద తమిళనాడు రిజిస్ట్రేషన్‌తో ఉన్న బైక్ పది రోజులుగా అక్కడే ఉండటంతో మండప నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించారు. బాంబ్‌స్క్వాడ్ ఇన్‌చార్జి రమేష్ డాగ్‌స్క్వాడ్‌తో కలిసి తనిఖీ చేశారు. బైక్‌ను స్థానిక పోలీసులకు అప్పగించారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా ఆటకట్టు

అఫ్జల్‌గంజ్: నగదు, విలువైన వస్తువులు తీసుకెళుతున్నవారిని గుర్తించి వారి దృష్టి మళ్లించి దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర ముఠా సభ్యులను బుధవారం అఫ్జల్‌గంజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్లు జ్ఞానేందర్‌రెడ్డి, ప్రవీణ్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మహారాష్ట్రలోని కళ్యాన్‌తానేకు చెందిన ఐదుగురు, నాసిక్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు ముఠాగా ఏర్పడి చోరీలకు పాల్పడేవారు. గణేష్ ఉత్సవాల నేపథ్యంలో నగరానికి చేరుకున్న వా రు స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలోని లాడ్జీల్లో ఉంటూ అదను చూసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ నెల 22న మందు లు, కారు పరికరాల కొనుగోలుకు నగరానికి వచ్చిన ఓ వ్యక్తిని ఉస్మానియా ఆసుపత్రి వద్ద దృష్టి మళ్లించి అతడి చేతిలోని రూ.50 వేల నగదుతో ఉన్న బ్యాగ్‌ను లాక్కున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా బుధవారం స్థానిక గణేష్ మండపాల వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితులను అదుపులోకి తీసుకుని విచారించ గా నేరం అంగీకరించారు. ఈ ముఠాలో ఆరుగురు పట్టుబడగా అందులో ఒకరు మైనర్‌గా పేర్కొన్నారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్టు తెలిపారు. నిందితు నుంచి రూ. 40 వేల నగదు, ఐదు సెల్‌ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఆయూబ్‌బాబు ఖురేషి, షేక్‌అఫ్జల్ ఇస్మాయిల్, జబ్బర్‌పఠాన్, అల్తాఫ్ భగ్‌వాన్, ముధుకర్‌సోలంకే, మరో మైనర్‌పై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు. మరో నిందితుడు వాసీం పరారీలో ఉన్నట్లు తెలిపారు.


పోలీసుల అదుపులో నిందితులు



దొంగతనం, స్నాచింగ్ కేసుల్లో నిందితుల అరెస్టు

కంటోన్మెంట్ : చోరీలు, స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను బేగంపేట పోలీసులు బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నార్త్‌జోన్ డీసీపీ సుమతి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మారేడ్‌పల్లికి చెందిన టమాటా సింగ్, మౌలాలికి చెందిన మనీష్ ఉపాధ్యాయ్, మల్కాజ్‌గిరికి చెందిన నిఖిల్, నాగోల్‌కు చెందిన మార్కా అరుణ్ కుమార్ ముఠాగా ఏర్పడి నగరంలోని పలు స్టేషన్ల పరిధిలో పలు దొంగతనాలు, స్నాచింగ్‌లకు పాల్పడ్డారు. ఈ నెల 18న నాగోల్‌కు చెందిన అఖిల్ అనే వ్యక్తిని బ్రూక్‌బాండ్ చౌరస్తా సమీపంలో అడ్డగించి రూ.8000 నగదు లాక్కెళ్లారు. మేరకు బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు బుధవారం బాలంరాయి చౌరస్తాలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న టమాటా సింగ్, మనీష్ ఉపాధ్యాయ్‌లను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాలు అంగీకరించడంతో వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందుతుల్లో మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు.


వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ సుమతి

బొల్లారం పీఎస్ పరిధిలో...

బైక్‌పై వెళుతున్న యువతిని బెదిరించి సెల్‌ఫోన్‌లు లాక్కున్న పాత నేరస్తుడిని బొల్లారం పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. రీసాల బజార్ భవానీ నగర్‌కు చెందిన సూర్య ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. వ్యసనాలకు బానిసై చోరీలకు అలవాటు పడ్డాడు. గత నెల 30న బొల్లారం పయనీర్ బజార్‌కు చెందిన ప్రేక్ష జైన్ సికింద్రాబాద్ నుంచి వెళుతుండగా నిందితుడు సూర్య బొల్లారం మోడల్ మిషన్ హైస్కూల్ వద్ద ఆమెను అడ్డగించి ఆమె చేతిలోని హ్యాండ్‌బ్యాగ్ లాక్కుని రెండు సెల్‌ఫోన్‌లు, ఏటీఎం కార్డు, రూ.5,500 నగదు ఎత్తుకెళ్లాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన బొల్లారం పోలీసులు బుధవారం ఉదయం అల్వాల్ రైతు బజార్ సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.

కళ్ల నొప్పి భరించలేక..

• యువ సైంటిస్టు ఆత్మ హత్య

నల్లకుంట: కళ్ల నొప్పిని భరించలేక ఓ యువ సైంటిస్టు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సైదులు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గుంటూరుకు చెందిన చంద్రకాంత్ (25) డీఆర్‌డీఓలో సైంటిస్టుగా పనిచేస్తున్నాడు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న అన్న దుర్గాప్రసాద్‌తో కలిసి నల్లకుంట టీఆర్టీ కాలనీలో ఉంటున్నాడు. కళ్ల సమస్యతో బాధపడుతున్న చంద్రకాంత్ రెండేళ్ల క్రితం ఆపరేషన్ చేయించుకున్నాడు. గత పది రోజులుగా నొప్పి మరింత తీవ్రం కావడం, నిద్ర పట్టక పోవడంతో ఇబ్బంది పడుతున్నాడు. మంగళవారం డ్యూటీ నుంచి వచ్చిన అతను నొప్పి భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సూసైట్ నోట్ రాసి, ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాత్రి ఇంటికి వచ్చిన అతని సోదరుడు దుర్గాప్రసాద్ చంద్రకాంత్‌ను కిందకు దింపి చూడగా అప్పటికే మృతి చెందాడు. దుర్గాప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి దుర్మరణం


రాజశ్రీ మృతదేహం

ఘట్‌కేసర్: బైక్‌ను డీసీఎం ఢీకొనడంతో ఓ విద్యార్థి మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు..నిజామాబాద్ జిల్లాకు చెందిన రాజశ్రీ(18), స్నేహితుడితో కలిసి ఘట్‌కేసర్‌లో ఉంటూ గుర్రం బాలనర్సయ్య కాలేజీలో బీఫార్మసీ రెండో సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం పరీక్షలు రాసేందుకు నల్ల నర్సింహారెడ్డి కాలేజీకి వెళ్లి తిరిగివస్తుండగా మార్గమధ్యంలో కొర్రెముల వద్ద డీసీఎం ఢీ కొనడంతో బైక్ నడుపుతున్న రాజశ్రీ తీవ్ర ంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

క్లాస్‌మేట్‌కు సైబర్ వేధింపులు

• ఓయూ విద్యార్థి అరెస్టు


నిందితుడు నరేష్

సాక్షి, సిటీబ్యూరో: తోటి విద్యార్థినికి అభ్యంతరకరంగా ఫేస్‌బుక్ ద్వారా సందేశాలు పంపుతున్న ఉస్మానియా వర్శిటీ విద్యార్థిని సీసీఎస్ ఆ. దీనంలోని సైబర్ క్రైమ్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. డీసీపీ అవినాష్ మహంతి కథనం ప్రకారం... వరంగల్ జిల్లా ఫతేపురానికి చెందిన నరేష్, నల్లగొండ జిల్లా దేవరకొండకు చెందిన సంధ్య ఓయూలో ఎమ్మెస్సీ జియో ఫిజిక్స్ చదువుతున్నారు. వర్శిటీలోని వేర్వేరు హాస్టల్స్‌లో ఉంటున్నారు. సంధ్య తొలినాళ్లల్లో నరేష్‌తో స్నేహంగా ఉండేది. ఈ నేపథ్యంలో స్కాలర్ షిప్ కోసం దరఖాస్తు చేస్తానంటూ నరేష్ ఆమె మెయిల్ ఐడీ, పాస్‌వర్డ్ తీసుకున్నాడు. కొన్నాళ్లుగా నరేష్ ప్రవర్తన శృతిమించడంతో సంధ్య అతడిని దూరంగా ఉంచుతోంది. తన సెల్‌ఫోన్ నెంబర్ సైతం మార్చుకుంది. దీంతో ఆమెపై కక్షకట్టిన నరేష్ తన ఫేస్‌బుక్ ఐడీ నుంచి స్నేహితులకు సంధ్యను ఉద్దేశించి అభ్యంతరకర వ్యాఖ్యలు పంపిస్తున్నాడు. దీనిపై బాధితురాలు షీ–టీమ్స్‌కు ఫిర్యాదు చేసినా అతను తన వైఖరి మార్చుకోలేదు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు బుధవారం నిందితుడిని అరెస్టు చేశారు.

బాలికపై లైంగికదాడి

• యువకుడిపై కేసు నమోదు..

దుండిగల్: బాలికపై ఓ యువకుడు లైంగిక దాడికి పాల్పడిన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. సూరారం ప్రాంతానికి చెందిన బాలిక (13)ను బుధవారం అదే ప్రాంతానికి చెందిన మహేశ్ అనే యువకుడు తన గదిలోకి తీసుకువెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పడంతో వారు దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆలౌట్ లిక్విడ్ తాగించి..

• యువతిపై హత్యాయత్నం • భర్త, అత్తపై కేసు నమోదు

మారేడుపల్లి: ఆలౌట్ లిక్విడ్ తాగించి ఓ యువతిపై ఆమె భర్త, అత్త హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ అప్పలనాయుడు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మల్కాజ్‌గిరి కి చెందిన స్వప్నకు, మారేడుపల్లి దుర్గయ్యగార్డెన్ కు చెందిన మెడికల్ రెప్ శేఖర్‌తో రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. పెళ్లి సమయంలో రూ.4.5లక్షలు కట్నంగా ఇచ్చారు. ఏడాదిగా విడాకులు ఇవ్వాలని స్వప్నను ఆమె భర్త శేఖర్, అత్త కనకమ్మ వేధింపులకు గురి చేస్తున్నారు. దీనిపై బాధితురాలు పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కౌన్సెలింగ్ నిర్వహించారు. అయినా వేధింపులు మానుకోని శేఖర్, అతని తల్లి కనకమ్మ బుధవారం స్వప్నకు బలవంతంగా ఆలౌట్ ఆల్‌ఔట్ లిక్విడ్ తాగించి హత్యాయత్నానికి పాల్పడ్డారు. వారి నుంచి తప్పించుకున్న బాధితురాలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. పోలీసులు ఆమెను చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


చికిత్స పొందుతున్న స్వప్న



• ‘శోభా’ సందడి..

గణపతి శోభాయాత్రకు వివిధ జిల్లాల నుంచి డప్పు కళాకారులు నగరానికి తరలి వచ్చారు. సికింద్రాబాద్ ప్యాట్నీ సెంటర్‌లో డప్పులను ఇలా కట్టి, ఫుట్‌పాత్‌పై సేదతీరుతున్న కళాకారుల దృశ్యం బుధవారం ‘సాక్షి’ కెమెరాకు చిక్కింది.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి


ఇమ్రాన్ మృతదేహం

చాంద్రాయణగుట్ట: విద్యుదాఘాతంతో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన ఫలక్‌నుమా పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ పులి యాదగిరి వివరాల ప్రకారం...కాలాపత్తర్ ప్రాంతానికి చెందిన మహ్మద్ ఇమ్రాన్(20) ఎలక్ట్రిషియన్‌గా పని చేసేవాడు. జంగమ్మెట్ లోని తన బంధువు జుబేర్ ఇంట్లో శుభ కార్యం నిమిత్తం అతను సోమవారం ఫోకస్ లైట్లు ఏర్పాటు చేశాడు. బుధవారం భవనం పైకి ఎక్కి లైట్ల కనెక్షన్లు తీస్తుండగా కరెంట్ షాక్ తగడంతో అపస్మారకస్థితికి చేరుకున్నాడు. దీంతో బంధువులు అతడిని అస్రా ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వినాయక.. మా ఏలిక..

గణపతి నిమజ్జనోత్సవం నగరంలో ఊపందుకుంది. బుధవారం ట్యాంక్‌బండ్‌కు భారీగా విగ్రహాలు తరలి వచ్చాయి. ఊరేగింపుగా వెంట వచ్చిన యువత చివరి పూజలు చేసి గణనాథుడిని గంగ ఒడికి సాగనంపారు.


ఈ చిన్ని కోర్కె తీర్చు స్వామీ..


ఈ నీట కొలువుందు..


మా ఇంటి మట్టి గణపయ్య..


గణపతి బప్పా మోరియా.. వెళ్లి రావయ్యా..

సంగీత వేదిక.. ఆనంద డోలిక..

• సిటీలో పెరుగుతున్న 'మ్యూజర్స్' కల్చర్ • సంగీత ప్రియుల వేదికగా 'మ్యూజికల్లీ' యాప్



నగర మ్యూజిక్ లవర్స్ రూటు మార్చారు. ఒకప్పుడు ఎం–టీవీ, వి–టీవీ వంటి చానళ్లు చూస్తూ కేరింతలు కొట్టినవారు ఇప్పుడు స్వయంగా ఎవరికి వారు మ్యూజిక్ వీడియోల్లో తారల్లా మెరుస్తున్నారు. 'మ్యూజికల్లీ' యాప్ వేదికగా సిటీలోని సంగీతాభిమానులైన యువత ప్రతిభ ఎల్లలు దాటుతోంది. ఈ యాప్‌ని వినియోగించే వారంతా 'మ్యూజర్స్'గా సందడి చేస్తున్నారు. తరచుగా సిటీలో మ్యూజర్స్ మీట్‌లు సైతం నిర్వహిస్తూ తమ సంగీతానికి మరింత పదును పెడుతుండడం విశేషం. – సాక్షి, సిటీబ్యూరో





ఇంతకీ ఏమిటా యాప్..!

మ్యూసిక్ వీడియో మేకింగ్ యాప్ (మ్యూజికల్లీ).. యూత్‌కి లేటెస్ట్ క్రేజ్. దీనిని వినియోగించడంలో ఆరితేరిన వాళ్లని 'మ్యూజర్స్'గా వ్యవహరిస్తారు. ఇందులో వందలు, వేల సంఖ్యలో పలు భాషలకు చెందిన పాటలు ఉంటాయి. వాటిలో నచ్చినది ఎంచుకుని ప్లే చేస్తూ మన ముఖ కవళికలను పాటకు అనుగుణంగా మార్పు చేస్తూ మొబైల్‌లో వీడియో రికార్డ్ చేస్తారు. దీనికి డ్యాన్స్ కూడా యాడ్ చేయవచ్చు. దీనిలో 15 సెకన్లకు మించని మ్యూజిక్ వీడియోను తయారు చేసుకోవచ్చు. వచ్చే పాటకు అనుగుణంగా పెదాలు కదపడం ద్వారా తామే ఆ పాటను పాడామనే భావన కలిగించవచ్చు. అంతేకాదు.. పాపులర్ మ్యూజిక్‌కు అనుగుణంగా నృత్యం చేయడం ద్వారా మరింతగా ఆ వీడియోకు అందం తేవచ్చు. మనల్ని ఈ యాప్‌లో ఫాలో అవుతున్నవారితో కలిసి డిజిటల్ డ్యూయట్స్ కూడా రూపొందించవచ్చు. ఈ 15 సెకన్ల వీడియోలు ఎన్నో కథలు చెబుతాయి. దీనిద్వారా స్కిట్స్ చేయవచ్చు. కామెడీ బిట్స్ రూపొందించవచ్చు. ఇంకా ఎన్నో వీడియోలు రూపొందించుకోవచ్చు. విడివిడిగా ఇద్దరు మ్యూజర్స్ ఒకే పాటకు సంబంధించిన వీడియోలను రూపొందిస్తే.. ఈ యాప్ దానిని కంబైన్డ్ చేస్తుంది.

బోర్ టు హుషార్...



కాలక్షేపం కోసం మ్యూజికల్లీ యాప్‌ను వినియోగించడం ప్రారంభించాను. నాకు గుర్తున్న పాటలు, స్కిట్స్ చేయడం మొదలుపెట్టాను. ఇప్పుడు అది నాకు చాలా మంది ఫాలోయర్స్‌ను అందించింది. దీంతో మ్యూజర్‌గా మారిపోయా. ఇప్పటిదాకా డబ్‌స్మాష్‌లు, మ్యూజికల్లీలు కలిపి దాదాపు 300 వరకూ చేశాను. – నందు

ఇటీవల నగరంలో కలిసిన మ్యూజర్స్ సందడి..


ఏడు కోట్ల మ్యూజర్స్..

ఇప్పటికే 7 కోట్లకు పైగా (వీరిలో అత్యధికులు యువతే) రిజిస్టర్ చేసుకున్న యాప్ ఇది. ఇందులో మన దేశంలోనూ, ప్రపంచవ్యాప్తంగానూ రిజిస్టర్ చేసుకున్న సంగీతాభిమానులున్నారు. మనం రూపొందించుకున్న వీడియోలను మనకు ఇష్టమైన రీతిలో ఇతరులు చూసేందుకు వీలుగా పోస్ట్ చేసుకోవచ్చు. సదరు వీడియోలకు వచ్చిన ఫాలోవర్స్‌ను బట్టి వారిలో అగ్రగాములుగా ఉన్నవారి జాబితా కూడా తయారవుతుంది. ప్రస్తుతం మన దేశంలో అత్యధిక ఫాలోవర్లు కలిగిన 150 మంది మ్యూజర్స్ జాబితా అందుబాటులో ఉంది. అంతేకాకుండా మ్యూజికల్లీ నిర్వాహకులు కొత్త కొత్త టాస్క్‌లు యాడ్ చేస్తూ ఉంటారు. నోటిఫికేషన్స్ ద్వారా వాటి గురించి తెలుసుకుని వాటి ద్వారా కూడా మన ప్రతిభను ప్రదర్శించవచ్చు.



మ్యూజిక్ మార్క్.. సోషల్ నెట్‌వర్క్..

ఈ డివైై మ్యూజిక్ వీడియో యాప్ తొలిసారి 2014లో మార్కెట్లోకి వచ్చింది. రెండేళ్లలోనే టాప్‌కి చేరింది. ఈ 15 సెకన్ల లిప్ సింకింగ్, లేదా డ్యాన్సింగ్‌కు సంబంధించిన వీడియోలను రూపొందించేవారు రోజుకు కోటి మందికి పైనే ఈ యాప్‌ని వినియోగిస్తున్నారు. అయితే డబ్‌స్మాష్ వంటి యాప్స్‌కు భిన్నంగా.. కేవలం మ్యూజిక్ వీడియోలు రూపొందించే వేదిక మాత్రమే కాకుండా.. పూర్తిస్థాయి సోషల్ నెట్‌వర్క్ కావడంతో దీనికి యూత్‌లో ఆదరణ బాగుంది. ఈ యాప్‌ను ఫాలో అవుతున్నవారంతా కమ్యూనిటీగా కొనసాగుతున్నారంటే దీనికి ఎంతటి ప్రాముఖ్యత ఇస్తున్నారో తెలుస్తోంది.

నెంబర్ వన్‌గా నిలవాలని..



నాకు డ్యాన్స్ అంటే ఇష్టం. లైఫ్‌లో డ్రమటిక్‌గా ఉండడం అంటే ఇంకా ఇష్టం. ఈ రెండు సరదాలూ కంబైన్డ్‌గా తీర్చుకోవడానికి మ్యూజికల్లీ ఉపయోగపడింది. నా భర్త నాకు బాగా మద్దతిస్తారు. ప్రస్తుతం నా ఫాలోయర్స్ సంఖ్య 24 వేలు దాటింది. మ్యూజర్స్ లీడర్ బోర్డ్‌లో ఇండియా తరపున 48 స్థానంలో ఉన్నా. లోటాప్‌లో నిలవాలన్నది నా కోరిక. – అఖిల

musical.ly

కొత్తగా ఉంది.. ఇదే బాగుంది..



అందరూ బతకడానికి ఆదాయాన్ని ఇచ్చే పనులు చేస్తుంటారు. ఆనందానికి కొన్ని నచ్చిన పనులూ చేస్తుంటారు. అతడు మాత్రం పురుగుల్లో కొత్త ప్రపంచాన్ని చూస్తున్నాడు. తన కెమెరాతో కొంగొత్తగా చూపిస్తున్నాడు. కీటకాలను అందంగా బందిస్తున్న అతడి పేరు 'ప్రశాంత్ పేటేరి'. చదివింది బీటెక్, చేసేది వ్యాపారం. హాబీ మాత్రం ఫొటోగ్రఫీ. – సాక్షి, సిటీబ్యూరో


ప్రశాంత్

కీటకాలను పురుగుల్లా కాదు.. నా కళ్లతో చూడండి అచ్చం ఏజింల్స్‌లా ఉంటాయి. పచ్చలు పొదిగిన నెమలిలా బీటెల్.. పులిలా వేటాడే చీమలు.. చెప్పాలంటే చాలానే ఉన్నాయంటున్నాడు ప్రశాంత్. కీటకాల ప్రపంచంలోకి తొంగి చూస్తే ఎన్నో కొంత అందాలు కనిపిస్తాయి అంటున్నాడు. చార్మినార్, ట్యాంక్‌బండ్‌ను ఫొటోల్లో చాలామందే తీస్తారు. కానీ తనకు మాత్రం వీటన్నికన్నా కళ్లకు పెద్దగా కనిపించని కీటకాలంటే ఇష్టం అంటున్నాడు.


మెరుపుల అందం నా సొంతం.. కుకూ బీ


ఆకులో ఆకునై.. బీటెల్ అందం..


యుద్ధానికి సిద్ధం.. టైగర్ చీమ

రెండేళ్లుగా కీటకాల వెంటే..

నాలుగేళ్ల నుంచి ఫొటోగ్రఫీ చేస్తున్నాను. కానీ రెండేళ్లుగా మైక్రో ఫొటోగ్రఫీ ఎంచుకున్నాను. దేశంలో దాదాపు 59 వేల కీటక జాతులున్నాయని ఓ లెక్క. కీటకాలు ప్రతిచోటా ఉంటాయి. కానీ చిన్నగా ఉండడం వల్ల మనం వాటిని గుర్తిండం లేదు. వీటిని ఇలా ఫొటోలు తీసి వాటి ప్రపంచం ఎంత అందంగా ఉంటుందో చూపించాలన్నదే నా ప్రయత్నం. అంటూ తన అభిమతాన్ని చెప్పాడు. ఈ ఫొటోలతో ఎగ్జిబిషన్ సైతం నిర్వహిస్తానంటున్నాడు.

బహుమతులు కూడా..

ప్రశాంత్ కీటకాలను ఫొటోలు తీయడమే కాదు.. ఈ పోటీల్లో బహుమతులు సైతం గెలుచుకున్నాడు. 2014లో జిబిబిమ ఫొటో కాంటెస్ట్‌లో, 2016లో ట్రావెల్ ఫొటోగ్రఫీ కాంటెస్ట్‌లో బహుమతులు అందుకున్నాడు. లాంగ్ ఎక్స్‌పోజర్, ఆర్కిటెక్చర్ ఫొటోగ్రఫీలో అవార్డులు సైతం సొంతం చేసుకున్నాడు.




నవ్వుల లావణ్యం

సినీనటి లావణ్య త్రిపాఠి బుధవారం కేపీహెచ్‌బీకాలనీలోని మంజీరా మాల్‌లో సందడి చేసింది. రెడ్‌ఎఫ్‌ఎం 93.5 ఫిలిం గణేశ పేరుతో ఇక్కడ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో 'యుద్ధం శరణం' చిత్రం డైరెక్టర్ కృష్టం మరిముత్తుతో కలిసి ఆమె పాల్గొంది. ఈ సందర్భంగా డైరెక్టర్ కృష్ణం సినిమాలోని పాటలను గిటార్‌పై ప్లే చేసి వినిపించారు. – మూసాపేట



గుర్తించండి

raft
hike
kiwi
branch
sweater
teacher
lolipop
log



b	p	b	i	h	t	h	b	b
r	g	r	k	w	n	i	w	r
e	l	a	z	m	f	k	j	a
h	o	n	a	v	o	e	o	f
c	g	c	p	b	n	u	p	t
a	v	h	j	g	q	z	t	u
e	c	n	z	t	i	w	i	k
t	r	e	t	a	e	w	s	t
i	l	o	l	i	p	o	p	j

పైన ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో
ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

దారి కనుక్కోండి

తన స్నేహితులతో కలిసి వచ్చిన వంకాయ తప్పిపోయింది.
తన స్నేహితుల వెళ్లడానికి దారి చూపిస్తారా?



నాన్నా చెప్పవా?

పెంగ్విన్లు సముద్రంలో ఎలా ఉండగలుగుతాయి?




మన భూగోళం మీద, మంచుతో నిండిన అంటార్కిటికా ప్రాంతంలో నివసించే పెంగ్విన్లు అద్భుతమైన డైవర్లనీ, గజఈతగాళ్ళనీ వర్ణించ వచ్చు. ఇవి సముద్రంలో 500 మీటర్ల లోతు దాకా వెళ్లడమే కాకుండా, పైకి రాకుండా సుమారు 15 నిమిషాల దాకా నీటిలోపల ఉండ గల్గుతాయి. ఇందుకు ఒక ముఖ్య కారణమే ఉంది లెండి.

పెంగ్విన్ల శరీర ఉష్ణోగ్రత సాధారణంగా 38 డిగ్రీల సెల్సియస్ వుంటుంది. అయితే ఇవి సముద్రం లోపలికి దిగాక వాటి ఉష్ణోగ్రత 11 డిగ్రీలకు పడిపోతుంది. దాంతో వాటి శరీరం లోపలి కణజాలాలన్నీ తమ తమ జీవన చర్యల వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి అవసరమైన ఆమ్లజని వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి ఆవసరమైన ఆక్సిజన్ కూడా గణనీయంగా తగ్గిపోతుందన్నమాట. ఈ కారణంగా అవి అంతకు ముందు పీల్చుకున్న గాలిలోని ఆక్సిజన్ సాయంతో సుమారు 15 నిమిషాల దాకా నీటి లోపల ఉండగల్గుతాయి.


ఒకవేళ సముద్రం లోపలికి వెళ్ళాక వాటి శరీర ఉష్ణోగ్రత పడిపోయి తద్వారా జీవన చర్యలు మందగించకుండా ఉన్నట్లయితే పెంగ్విన్లు అంతసేపు నీటిలో ఉండటం అసాధ్యమవు తుంది. ఎందుకంటే వాటి శరీరానికి.... పావుగంట సేపు బతికేందుకు కావలసిన ఆక్సిజన్‌ని తమలో నిలుపుకోగలిగే సామర్థ్యం వుండదు.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 8 తేడాలను గుర్తించండి



నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో ఈ జంతువు అసలు నీడ ఏదో గుర్తించండి



కనుక్కోండి



నిజం!


డచ్ దేశస్తులు ఏడాదికి సగటున వెయ్యి కిలోమీటర్లు ప్రయాణిస్తారు




ప్రపంచ దేశాలతో పోల్చినపుడు చైనాలో ఉరిశిక్షలు 4 రెట్లు అధికం



కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో కేవలం తొమ్మిది నెలల్లోనే పూర్తిచేసిన భక్తరామదాసు ప్రాజెక్టు సైతం పాలేరు రిజర్వాయర్‌పై నిర్మించిందే. దీన్ని సీఎం కేసీఆర్ స్వయంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ద్వారా నాలుగు మండలాల పరిధిలోని 70 వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది.


పాలేరు నిండాలంటే కావాల్సిన నీరు: 0.7 టీఎంసీలు

ప్రాజెక్ట్ రిపోర్టు

- **18,000** ఎకరాలు.. రిజర్వాయర్ వైశాల్యం
- **23** అడుగులు పూర్తిస్థాయి నీటిమట్టం
- **2.55** టీఎంసీలు నీటి నిలువ సామర్థ్యం
- **18.75** అడుగులు ప్రస్తుత నీటిమట్టం

పాలేరు.. పరవళ్లు

ఖమ్మం జిల్లాలోని 16 మండలాల పరిధి ఆయకట్టుకు జీవం



ఖమ్మం జిల్లా నుంచి వాకెపల్లి హన్మంతరెడ్డి :

పాలేరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఖమ్మం జిల్లాలోని 16 మండలాల ప్రజలకు జీవనాధారం. మత్స్యసంపదకు నెలవు. నాగార్జునసాగర్ ఎడమ కాలువను పాలేరుతోనే అనుసంధానం చేశారు. జిల్లాలో సాగర్ రెండో జోన్ ఇక్కడి నుంచే ప్రారంభమవుతుంది. ఖమ్మం నగర ప్రజలతోపాటు వందలాది గ్రామాల ప్రజల దాహార్తిని పాలేరు రిజర్వాయర్ తీరుస్తున్నది.

లక్షలాది ఎకరాలకు సాగునీరు




పాలేరు రిజర్వాయర్ నుంచి ఎడమ కాలువ ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. జిల్లాలో 16 మండలాల్లో 80 కిలోమీటర్ల మేర కాలువను నిర్మించారు. దీని ఆయకట్టు పరిధిలో 2.80 లక్షల ఎకరాల్లో వరి, మరో 3 లక్షల ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగవుతున్నాయి. పాలేరు పాతకాలువ ద్వారా కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో వరి, చెరకు పంటలకు నీరిస్తున్నారు.

గేట్లు ప్రత్యేకం




ఇక రిజర్వాయర్‌కు ఏర్పాటు చేసిన గేట్లు ప్రత్యేకం. రిజర్వాయర్ నిండితే దానికి ఎటువంటి ప్రమాదం లేకుండా వాటంతట అవే పడిపోయేలా ఫాలింగ్ గేట్లు అమర్చారు.


కొన్నాళ్లుగా కష్టాలు: సాగర్ ప్రాజెక్టుకు అనుసంధానంగా ఉన్న పాలేరు రిజర్వాయర్‌కు కొన్నేళ్లుగా సాగర్ జలాలు సకాలంలో చేరకపోవడంతో జిల్లాలోని సాగర్ ఆయకట్టు రైతాంగం ఇబ్బంది పడుతోంది. వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగర్ పూర్తిస్థాయిలో నిండక పాలేరుకు నీళ్లు రావడం లేదు. దీంతో రబీకి క్రాప్ హాలీడే ప్రకటించిన సందర్భాలున్నాయి.



పట్టుబడిన గంజాయి కేజీల్లో..



జీఆర్‌పీ పరిధిలో కేసుల నమోదు





గాడి మే గంజాయ్..

- ఒడిశా నుంచి తెలుగు రాష్ట్రాలకు రవాణా
- రైళ్లలో నిరంతర తరలింపు
- రవాణాకు ప్రొఫెషనల్స్‌ను వినియోగిస్తున్న వైనం
- వరుస పట్టివేతలు.. నార్కొటిక్స్ విభాగం ఆరా!



కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి తరలిస్తూ వరంగల్ జీఆర్‌పీకి పట్టుబడిన ఒడిశాకు చెందిన గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు

గంజాయ్ ఎక్స్‌ప్రెస్..

భువనేశ్వర్ నుంచి ముంబై వెళ్లే కోణార్క్, సంబల్‌పూర్, నాగావళి, లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు నిత్యం ప్రయాణిస్తున్నారు. సాధారణ ప్రయాణికుల తరహాలో రైళ్లలో ఎక్కుతూ ట్రావెల్ బ్యాగుల్లో కేజీల కొద్దీ గంజాయిని తరలిస్తున్నారు. ఒక్క ట్రిప్పు గంజాయి సరఫరా చేస్తే రూ.2 వేల నుంచి రూ.10 వేల వరకు ట్రాన్స్‌పోర్టర్లకు గంజాయి వ్యాపారులు ఇస్తున్నారు. దీంతో ఒడిశాలో ఈ తరహా ట్రాన్స్‌పోర్టర్లు ఎక్కువయ్యారు. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదన వస్తుండడంతో వరంగల్ నగరానికి చెందిన కొందరు కూడా ట్రాన్స్‌పోర్టర్ అవతారం ఎత్తారు.

ఇటీవల తెలంగాణ సర్కార్ గంజాయి, డ్రగ్స్ అక్రమ వ్యాపారంపై కన్నెర్ర చేయడంతో రైళ్లలో గంజాయి రవాణా చేస్తున్న వారు వరుసగా అరెస్టు అవుతున్నారు.



వరంగల్ నుంచి అలువాల సదాశివుడు:

మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం జోరుగా సాగుతోంది. హైదరాబాద్‌తోపాటు తెలుగు రాష్ట్రాల్లోని ద్వితీయ శ్రేణి పట్టణాలకు సైతం గంజాయి, డ్రగ్స్ వంటివి ఈజీగా చేరిపోతున్నాయి. ఇప్పటికే వేల సంఖ్యలో యువత మత్తుకు బానిస కావడంతో అక్రమార్కులు వ్యాపారాన్ని మరింత విస్తరిస్తున్నారు. అయితే ముఖ్యంగా ఒడిశా నుంచి నిత్యం వందల కేజీల గంజాయి తెలుగు రాష్ట్రాలకు చేరిపోతున్నట్టు ఇటీవల పట్టివేతలను చూస్తే తెలుస్తోంది. ఒడిశా రాష్ట్రంతోపాటు, ఆంధ్రప్రదేశ్ విశాఖ ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాల్లో పండించిన గంజాయి పంటను శుద్ధి చేసి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ముంబైలకు తరలిస్తున్నారు. ఒడిశా నుంచి విశాఖపట్నం, విజయవాడ, కాజీపేట మీదుగా వచ్చే రైళ్లలో గంజాయి రవాణా నిత్యకృత్యమైంది.

పెరుగుతున్న పట్టివేతలు: జనవరి నుంచి ఇప్పటివరకు 14 కేసులు నమోదవగా 386 కిలోల గంజాయి పట్టుపడింది. జూలైలో నాలుగు కేసుల్లో వంద కిలోలకుపైగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పెద్ద మొత్తంలో గంజాయి పట్టుబడుతున్నందున ఈ మార్గం గుండా సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న రైళ్లలో తనిఖీలు నిర్వహిస్తే మేలు.

ఏసీ బోగీల్లోనూ..

గంజాయి రవాణా చేసే ట్రాన్స్‌పోర్టర్లు మొదట్లో జనరల్ బోగీల్లో ఎక్కువగా ప్రయాణించే వారు. జీఆర్‌పీ తనిఖీల్లోనూ జనరల్ బోగీల్లోనే గంజాయి ఆనవాళ్లు కనిపించేవి. కానీ గత కొద్ది రోజులుగా స్లీపర్‌క్లాస్, ఏసీ తరగతుల్లోనూ గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు పట్టుబడుతుండటంతో రైల్వే వర్గాలు కలవరపడుతున్నాయి. తప్పని పరిస్థితిలో అన్ని బోగీల్లోనూ క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు.

'కోణార్క్ 'లో నిత్యం!

వరంగల్‌కు చెందిన గంజాయి ట్రాన్స్‌పోర్టర్లను విచారించడం ద్వారా రవాణా తీరుతెన్నులు వెలుగుచూశాయి. ఉత్తర, దక్షిణ భారతదేశానికి సెంటర్ పాయింట్‌గా కాజీపేట రైల్వే సబ్ డివిజన్ ఉంది. ఒడిశా, ఏపీ, తమిళనాడు రాష్ట్రాల మీదుగా నార్త్ ఇండియాకు వెళ్లే రైళ్లు ఈ మార్గం ద్వారానే వెళ్లాలి. దీంతో ఈ మార్గాన్నే గంజాయి స్మగ్లర్లు ఎన్నుకొని సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. ఈ మార్గంలో ఒడిశా నుంచి విజయవాడ, వరంగల్, హైదరాబాద్ మీదుగా ముంబై వెళ్లే రైళ్లలో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఒక్కటే ప్రతీరోజు ప్రయాణిస్తుంది. మిగిలిన రైళ్లు వీక్లీ, బైవీక్లీగా ఉన్నాయి. దీంతో స్మగ్లర్లు గంజాయి రవాణాకు కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను అధికంగా ఉపయోగించుకుంటున్నారు.

కుటుంబ సభ్యులుగా నటిస్తూ..



విశాఖపట్నం– విజయవాడ– కాజీపేట– బల్లార్షా రైల్వే మార్గం గంజాయి అక్రమ రవాణాకు కారిడార్‌గా మారింది. సాధారణ ప్రయాణికుల మాదిరిగా రైలెక్కి బ్యాగుల్లో గంజాయి సరఫరా చేస్తున్నారు. తరలించాల్సిన గంజాయి ఎక్కువగా ఉంటే స్త్రీ, పురుషులు కుటుంబ సభ్యుల్లా నటిస్తూ నాలుగైదు బ్యాగుల్లో తరలిస్తున్నారు. గంజాయి రవాణా వ్యవస్థీకృతం కావడంతో జీఆర్‌పీ సిబ్బంది విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఫలితంగా కోణార్క్‌లో నిత్యం ట్రాన్స్‌పోర్టర్లు పట్టుబడుతున్నారు.

గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు ఉపయోగిస్తున్న రైళ్లు : కోణార్క్, లోకమాన్య తిలక్, సంబల్‌పూర్, నాగావళి ఎక్స్‌ప్రెస్ రైళ్లు..



Zone Guide

బోర్‌వెల్స్ పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

శంకర్‌పల్లి: 2017-18 సంవత్సరానికి షెడ్యూల్ కులాల వారికి వ్యవసాయ బోర్‌వెల్స్ పథకం కొరకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీఓ రాధ ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకొనేవారు తప్పనిసరిగా ఎస్సీ సర్టిపికెట్, 2 ఎకరాల భూమి, పహానీ, ఆదాయసర్టిఫికెట్, రేషన్‌కార్డు జిరాక్స్, జత చేసి మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 98499 03347ను సంప్రదించాలని కోరారు.

రైతుల సంక్షేమానికే కమిటీలు

ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల: రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు పనిచేస్తున్నారని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసమే రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ప్రభుత్వం అందించే పథకాలు, సలహాలు సూచనలు అందించేందుకు ఉపయోగపడుతాయని చెప్పారు. సమావేశంలో ఏడీఏ దేవ్‌కుమార్, గుడిమల్కాపూర్ మార్కెట్‌కమిటీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, డైరెక్టర్ ఎం. యాదగిరి, ఎంపీపీ ఎం.బాల్‌రాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు దేవుని విజయలక్ష్మీశర్వలింగం, వెంకటయ్య, వైస్ చైర్మన్ మాసన్నగారి మానిక్‌రెడ్డి, జెడ్పీటీసీలు రాంరెడ్డి, లక్ష్మీరాజేందర్, మండల పార్టీ అధ్యక్షులు రమేశ్వర్‌రెడ్డి, నర్సింగ్‌రావు, మహేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నాగిరెడ్డి, పార్టీ నాయకులు బర్కల రాంరెడ్డి, నాగార్జున్‌రెడ్డి, పాండుయాదవ్, బిక్షపతి, విఠలయ్య, వాసుదేవ్‌కన్న, రవీందర్, బేగరి నర్సింలు, మక్బుల్‌షరీప్, కమ్మెట జంగయ్య, నాగరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య



విరాసత్ సర్టిఫికెట్లను అందిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

రైతులకు విరాసత్ సర్టిఫికెట్‌ల అందజేత

చేవెళ్ల: రెవెన్యూ రికార్డులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం భూపక్షలాన కార్యక్రమం తీసుకుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మూడు గ్రామాలకు చెందిన రైతులకు విరాసత్ సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మండలంలోని దామరగిద్ద, చేవెళ్ల, దేవునిఎర్రవల్లి గ్రామాలకు 950 మందికి విరాసత్ పట్టా సర్టిఫికెట్‌లను అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, తహసీల్దార్ గోపిరామ్, ఎంపీడీఓ రత్నమ్మ, ఎంపీటీసీ సత్యం, విఠలయ్య, పద్మావసంతం, నాయకులు వీర్‌ఓలు ఉన్నారు.

సమయపాలన పాటించని వైద్యులు

శంకర్‌పల్లి: టంగటూర్ గ్రామంలోని ప్రాథమిక ఆస్పత్రి వైద్యులు అందుబాటులో ఉండకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నామని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం గ్రామస్తులు ఆస్పత్రి వద్దకు చేరుకొని రోగులు పడుతున్న అవస్థలను గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కూడ వైద్యాధికారిపై మండల స్థాయిలో అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందన లేదని వెంటనే ఉన్నతాధికారులు సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

వినతి



వినతి పత్రం అందిస్తున్న ఆర్యవైశ్యపోరాట సమితి సభ్యులు

చేవెళ్ల: ప్రభుత్వం వెయ్యి కోట్లతో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ఎం. వీరేందర్‌గుప్త అన్నారు. ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ గోపిరామ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు రమేశ్‌గుప్త, ఉపాధ్యక్షుడు సంతోష్, సభ్యులు భూపాల్, నవిన్, మల్లేశ్, పెంటయ్య, భద్రయ్య, అరుణ్‌కుమార్, విఠల్, మధన్, రాఘవేందర్, తదితరులు ఉన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

శంకర్‌పల్లి: మండల పరిధిలోని జనవాడ, కొండకల్, పర్వేద, శంకర్‌పల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదవడం, రాయడం చతుర్విద పక్రియలు చేయడం తప్పనిసరన్నారు. ప్రభుత్వ క్యాలెండర్ ప్రకారం విద్యార్థులకు సులభతరంగా క్రమపద్దతిలో భోదించడం వలన మంచి ఫలితాలు సాధించగలరన్నారు. తరగతి గదిలో వెనకబడిన విద్యార్థులు ఉన్నట్లయితే వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా బోధన అందించాలంటే తప్పనిసరిగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సయ్యద్ అక్బర్

ఎన్కేపల్లిని సందర్శించిన డీపీఓ

మొయినాబాద్ రూరల్: గ్రామాన్ని శుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి పద్మజారాణి అన్నారు. మండలంలోని ఎన్కేపల్లి గ్రామాన్ని బుధవారం ఆమె సందర్శించి పంచాయతీ కార్యాలయంలో గ్రామ పరిపాలనను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అమర్‌నాథ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జయరాజ్‌లను అభివృద్ధి కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమం, తాగు నీటి సమస్యలు లేకుండా చూడాలని వారు తెలిపారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

షాబాద్: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే రోగాలు రాకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని షాబాద్ ఎంపీడీఓ పద్మావతి పేర్కొన్నారు. మండలంలోని సీతారాంపూర్ గ్రామాన్ని గ్రామ సర్పంచ్ డప్పు మాధవి యాదయ్యతో కలిసి బుధవారం సందర్శించారు. గ్రామంలోని పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇంటింటికి మరుగుదొడు నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ వసంతలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ సుగుణ, పంచాయతీ కార్యదర్శులు ఎల్లయ్య, శ్రీను, రాజేందర్ ఉన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ పద్మావతి

ఇంటర్వ్యూ

రవికుమార్
అంశం : నిమజ్జనం, భద్రత
ఎస్‌ఐ, షాబాద్



ప్రశ్న: మండలంలోని 29 గ్రామ పంచాయతీల్లో ఎన్ని వినాయక మండపాలు ఏర్పాటు చేశారు?

జవాబు: మండలంలో మొత్తం 226 వరకు మండపాలు ఏర్పాటు చేశారు.

ప్రశ్న: ఎంతమంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేశారు.

జవాబు: నిమర్జన కార్యాక్రమంలో 40 మంది పోలీసు బలగాలతో భద్రత ఏర్పాట్లు చేస్తున్నాం. ఎలాంటి గొడవలు జరగకుండా చర్యలు చేపడుతున్నాం.

ప్రశ్న: నిమర్జనం జరిగే ప్రాంతంలో ఎలాంటి ఏర్పాట్లు చేశారు.

జవాబు: షాబాద్ పహిల్వాన్ చెరువు వద్ద నిమర్జనం చేసేందుకు బందోబస్త్ చేస్తున్నాం. 10 ఏళ్లలోపు ఉన్న చిన్నారులు చెరువు వద్దకు రాకుండా చర్యలు తీసుకుంటున్నాం. లైట్లు, క్రేన్ ఏర్పాటు చేశాం.

ప్రశ్న: శోభాయాత్రలో డీజేలకు అనుమతులు ఇస్తున్నారా!

జవాబు: డీజేలకు అనుమతులు ఇవ్వడంలేదు. ఎవ్వరూ నిబంధనలను అతిక్రమించొద్దు. నిమర్జనానికి ఒక్కరోజు మందుగానే మద్యం దుకాణాలు మూసివేసేలా చర్యలు తీసుకున్నాం.

ప్రశ్న: సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా చేస్తున్నారా!

జవాబు: మండల కేంద్రంలో కొన్ని చోట్ల సీసీ కేమేరాలు ఏర్పాటు చేశాం. ఎవరైన నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

– షాబాద్:

దండాలయ్యా..ఉండ్రాళ్లయ్యా

మొయినాబాద్: వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిష్ఠివచిన వినాయకులు ఘనంగా పూజలందుకుంటున్నారు. మట్టి వినాయకుడికి భక్తులు, యువకులు పూజలు నిర్వహిస్తున్నారు. గణపతి పాటలు, భజనలతో మండపాలు మార్మోగుతున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో వినాయకులను నిమజ్జనానికి తరలిస్తున్నారు.

పూజల్లో పాల్గొన్న ఎంపీపీ..

షాబాద్: భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తే మంచి జరుగుతుందని ఎంపీపీ పట్నంశెట్టి జ్యోతి రవికుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు తదితరులున్నారు.




కక్కులూర్‌లో పాల్గొన్న ఎంపీపీ జ్యోతి రవికుమార్



మొయినాబాద్: పూజలు చేస్తున్న యువకులు



శంకర్‌పల్లి: మార్కెట్ యార్డులో..



శంకర్‌పల్లి: బేడబుడగజంగాల కాలనీలో...

సాక్షి
రంగారెడ్డి | గురువారం | ఆగస్టు | 31 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ PG Diploma in Bio-Informatics (Distance) 2017-18 at OU
→ 65 Technical Superintendent & Medical Attendant Posts at SSC
→ Download NSIC: Accounts Officer Written Exam Admit Card

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

‘మార్తాండ సూర్యాలయం’ నిర్మాత ఎవరు?


ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.



జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. ‘కవిరాజ మార్గం’ను అమోఘవర్షుడు ఏ భాషలో రాశాడు?
1) బెంగాలీ 2) సంస్కృతం
3) కన్నడం 4) మరాఠి

2. ‘దిల్వారా జైనాలయం’ ఎక్కడ ఉంది?
1) రాజస్థాన్ 2) గుజరాత్
3) బెంగాల్ 4) కర్ణాటక

3. కాలచూరుల (హైహయులు) రాజధాని?
1) కనోజ్ 2) త్రిపురి
3) మౌంట్ అబూ 4) ఢిల్లీ

4. గహద్వాల చంద్రదేవుడు విధించిన ప్రత్యేక పన్ను ఏది?
1) పురిటి సుంకం 2) గణాచారి సుంకం
3) పొయ్యి సుంకం
4) తురుష్క దండన సుంకం

5. కింది వాటిలో చాంద్‌బర్దాయ్ హిందీలో రాసిన గ్రంథం?
1) పృథ్వీరాజ్ రాశో 2) రాజస్థాన్ కథావళి
3) నైషధ చరిత్ర 4) శిశుపాల వధ

6. మధ్యప్రదేశ్‌లోని ఖజురహో దేవాలయాన్ని ఎవరు నిర్మించారు?
1) సోలంకీలు 2) చౌహాన్‌లు
3) చందేలులు 4) గహద్వాలులు

7. కింది వాటిలో సరైన జత ఏది?
1) విక్రమశిల విశ్వవిద్యాలయం – ధర్మపాలుడు
2) సోమనాథ దేవాలయం – ప్రభాస్ పఠాన్
3) మిహిర భోజుడు – ప్రతీహార వంశం
4) పైవన్నీ సరైనవే

8. మిహిరభోజుని ఆస్థానాన్ని సందర్శించిన అరబ్బు యాత్రీకుడు ఎవరు?
1) సులేమాన్ 2) అబ్దుల్ రజాక్
3) ఫిరదౌసి 4) లేన్‌పూల్

9. జతపరచండి.

రాజవంశం	రాజధాని
i) చౌహాన్‌లు	a) అన్హిల్‌వాడ్
ii) పరమారులు	b) ఖజురహో
iii) సోలంకీలు	c) గౌర్
iv) చందేలులు	d) ధారానగరం
v) సేన	e) అజ్మీర్

1) i-a, ii-b, iii-c, iv-d, v-e
2) i-e, ii-d, iii-a, iv-b, v-c
3) i-a, ii-d, iii-c, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

10. పృథ్వీరాజ్ చౌహాన్ వివాహమాడిన గహద్వాల జయచంద్రుడి కుమార్తె ఎవరు?
1) శీలమహాదేవి 2) సంయుక్త
3) మాచల్దేవి 4) పద్మిని

11. మొదటి తరైన్ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
1) క్రీ.శ. 1191 2) క్రీ.శ. 1192
3) క్రీ.శ. 1193 4) క్రీ.శ. 1194

12. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కల్నల్ టాడ్ – రాజస్థాన్ కథావళి
2) షానామా – ఫిరదౌసి
3) జగన్నాథాలయం – భువనేశ్వర్
4) హిందూ జాతీయ వీరుడు – పృథ్వీరాజ్ చౌహాన్

13. చందేవార్ యుద్ధ విజేత ఎవరు?
1) గజనీ మహమ్మద్
2) మహమ్మద్ ఘోరి
3) పృథ్వీరాజ్ చౌహాన్ 4) జయచంద్రుడు

14. ‘ముంజేశ్వర’ చెరువు ఎక్కడ నిర్మించారు?
1) ధారానగరం 2) ఢిల్లీ
3) అజ్మీర్ 4) జోధ్‌పూర్

15. తమ శీల సంరక్షణకు రాజపుత్ర స్త్రీలు ఆత్మహత్య చేసుకోవడాన్ని ఏమంటారు?
1) జనానా 2) జిజియా
3) జౌహార్ 4) సల్లేఖన

16. ‘సమరాంగణ సూత్రధార’ గ్రంథాన్ని పరమార భోజుడు ఏ అంశాలపై రాశాడు?
1) వాస్తు అంశాలు 2) రాజనీతి అంశాలు
3) యోగా అంశాలు
4) అలంకారశాస్త్ర అంశాలు

17. ‘పంచరత్నాలు’ అనే కవులను పోషించిన వారెవరు?
1) మొదటి భీమరాజు 2) లక్ష్మణసేనుడు
3) విజయసేనుడు 4) జయసింహుడు

18. కింది వాటిలో గాంగయ నరసింహదేవుడు నిర్మించిన నిర్మాణం ఏది?
1) సూర్యాలయం (మెంఢోరా)
2) సూర్యాలయం (అల్మోరా)
3) సూర్యాలయం (కోణార్క్)
4) కైలాసనాథాలయం (ఎల్లోరా)

19. టిబెట్‌లో అతిశదీపాంకరుడు ప్రచారం చేసిన బౌద్ధమత శాఖ ఏది?
1) మహాయానం 2) హీనయానం
3) తాంత్రికయానం 4) వజ్రయానం

20. ‘జ్ఞానమే మోక్షానికి మార్గం’ అని ప్రబోధించిందెవరు?
1) ఆదిశంకరాచార్యులు
2) రామానుజాచార్యులు
3) మధ్వాచార్యులు 4) వల్లభాచార్యులు

21. ‘ప్రతీహారులు’ అంటే..?
1) శిల్పులు 2) వ్యాపారులు
3) నావికులు 4) ద్వార పాలకులు

22. త్రైపాక్షిక పోరాటం రాష్ట్రకూట, పాల, ప్రతిహార రాజ్యాల మధ్య ఏ భూభాగం కోసం జరిగింది?
1) రాయచూర్ 2) కనోజ్
3) ఢిల్లీ 4) నవద్వీపం

23. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కందరీయ మహాదేవాలయం – ఖజురహో
2) గిరిజాదేవి శక్తి పీఠం – కటక్
3) ఉడిపి – కర్ణాటక
4) విఠలాలయం – హంపీ

24. ‘రాజతరంగిణి’ గ్రంథం ఎవరికి సంబంధించింది?
1) కశ్మీర్ రాజులు 2) సేన రాజులు
3) సోలంకీలు 4) పరమారులు

25. ‘భారత చరిత్ర పితామహుడు’ ఎవరు?
1) చాంద్‌బర్దాయ్ 2) జె.ఎన్. సర్కార్
3) కల్హణుడు
4) మామిడిపూడి వెంకటరంగయ్య

26. పృథ్వీరాజ్ చౌహాన్ (మూడో పృథ్వీరాజ్) రాణి సంయుక్తను ఏ విధమైన వివాహం చేసుకున్నాడు?
1) స్వయంవర వివాహం
2) రాక్షస వివాహం 3) బ్రహ్మ వివాహం
4) ప్రజాపత్య వివాహం

27. మహమ్మద్ బీన్ ఖాసీం సైన్యాలను ఎదుర్కొన్న దాహిర్ రాజు భార్య పేరు?
1) రాణీబాయి 2) పరిమళదేవి
3) సూరజ్‌దేవి 4) రాణి పద్మిని

28. అరబ్బులు హిందువులు, బౌద్ధులు ఇతర పాలితులను ఏమని వ్యవహరించారు?
1) జిమ్మీలు 2) తైవైఫ్‌లు
3) కాఫిర్‌లు 4) మ్లేచ్ఛులు

29. గజనీ మహమ్మద్ ధ్వంసం చేసిన శ్రీ చక్రస్వామి ఆలయం ఎక్కడ ఉంది?
1) కనోజ్ 2) మధుర
3) ముల్తాన్ 4) స్థానేశ్వరం

30. సోమనాథ్ దేవాలయాన్ని గజనీ మహమ్మద్ ఎప్పుడు ధ్వంసం చేసాడు?
1) క్రీ.శ. 1020 2) క్రీ.శ. 1022
3) క్రీ.శ. 1023 4) క్రీ.శ. 1025

31. కింది వాటిలో సరైంది ఏది?
1) కితాబ్–ఉల్–యామ్ని గ్రంథం – ఉత్బి
2) కితాబ్–ఉల్–హింద్ గ్రంథం – అల్‌బెరూనీ
3) బహ్మన్‌నామా గ్రంథం – అజారీ
4) పైవన్నీ సరైనవే

32. గజనీ మహమ్మద్ దండయాత్రను తొలిసారి ఎదుర్కొన్న హింద్‌షాహీ రాజు ఎవరు?
1) జయపాలుడు 2) ఆనందపాలుడు
3) త్రిలోచనపాలుడు 4) భీమపాలుడు

33. ఖజురహోలోని దేవాలయాలను ఏ శైలిలో నిర్మించారు?
1) ఇండో–గ్రీక్ 2) ఇండో–ఆర్యన్
3) ద్రావిడ 4) గోథిక్

34. జతపరచండి.

i) జయనకుడు	a) కుమారపాల చరిత్ర
ii) రాజశేఖరుడు	b) మాలతీ మాధవం
iii) హేమచంద్రుడు	c) ప్రబోధ చంద్రోదయం
iv) భవభూతి	d) పృథ్వీరాజ విజయం
v) ఆనందవర్ధనుడు	e) కర్పూర మంజరీ

1) i-e, ii-a, iii-d, iv-c, v-b
2) i-c, ii-e, iii-b, iv-a, v-d
3) i-d, ii-e, iii-a, iv-b ,v-c
4) i-b, ii-c, iii-a, iv-e, v-d

35. కశ్మీర్‌లోని ‘మార్తాండ సూర్యాలయం’ నిర్మాత ఎవరు?
1) హరిసింగ్
2) లలితాదిత్య ముక్తాపీడుడు
3) బాలాదిత్య 4) జయపాలుడు

36. ‘శిలా నిర్మిత సుందరనగరం’ అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) భగత్‌పూర్
3) జైపూర్ 4) జోధ్‌పూర్

37. ‘ఖండన ఖండఖాద్యం’ గ్రంథకర్త ఎవరు?
1) శ్రీహర్షుడు 2) దండి
3) పద్మగుప్తుడు 4) కల్హణుడు

38. ప్రతీహారులు తాము ఎవరి సంతతికి చెందిన వాళ్లమని చెప్పుకొన్నారు?
1) ఇంద్రుడు 2) లక్ష్మణుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

39. విద్యాధరుడు అనే రాజు ఏ వంశానికి చెందినవాడు?
1) ఛంధేల 2) సోలంకీ
3) పాల 4) పరమార

40. ‘అరబ్బుల సింధూపై దండయాత్ర ఫలితం లేని విజయం’ అని అన్నదెవరు?
1) జె.ఎన్. సర్కార్
2) రాధాకుముద్ ముఖర్జీ
3) లేన్‌పూల్ 4) వి.ఎ. స్మిత్

41. హర్షుడి పాలనాకాలం ఏది?
1) క్రీ.శ. 606 - 647
2) క్రీ.శ. 606 - 656
3) క్రీ.శ. 606 - 666
4) క్రీ.శ. 600 - 647

42. ‘సూర్య శతకం’ రాసిందెవరు?
1) బాణుడు 2) మతంగ దివాకరుడు
3) భర్తృహరి 4) మయూరుడు

43. కింది వాటిలో సరికాని జత?
1) యాత్రికుల్లో యువరాజు – హుయాన్‌త్సాంగ్
2) మహామోక్ష పరిషత్ – స్థానేశ్వరం
3) నలంద విశ్వవిదాలయం – రాజ్‌గిర్
4) కాదంబరి గ్రంథం – బాణుడు

44. హర్షుడి తొలి రాజధాని ఏది?
1) కనోజ్ 2) ఉజ్జయిని
3) శ్రీనగర్ 4) స్థానేశ్వరం

45. కింది వాటిలో హుయాన్‌త్సాంగ్ రచన ఏది?
1) నేచురల్ హిస్టరీ 2) ది ట్రావెల్స్
3) సి–యూ–కి 4) ఫో–కో–కి

46. ‘సకలోత్తరాపథేశ్వరుడు’ అనేది ఎవరి బిరుదు?
1) భాస్కర వర్మ 2) రెండో పులకేశి
3) రెండో ధ్రువసేనుడు 4) హర్షుడు

47. హర్షుడి వంశం ఏది?
1) పుష్యభూతి 2) పశ్చిమ చాళుక్య
3) ప్రతీహార 4) గహద్వాల

48. కింది వాటిలో హర్షుడి రచన కానిది ఏది?
1) నాగానందం 2) చండీ శతకం
3) రత్నావళి 4) ప్రియదర్శిక

49. రెండో పులకేశి, హర్షుడి రాజ్యాల సరిహద్దుగా ఉన్న నది ఏది?
1) యమున 2) గోమతి
3) నర్మద 4) కావేరి

50. ‘రాజశ్రీ’ ఎవరు?
1) హర్షుడి తల్లి 2) హర్షుడి కుమార్తె
3) హర్షుడి సోదరి 4) హర్షుడి పినతల్లి

51. కింది వాటిలో సరైన జత ఏది?
1) మహామోక్ష పరిషత్ – ఐదేళ్లకోసారి
2) ప్రభాకర వర్ధనుడు – హూణ హరిణ కేసరి
3) గృహవర్మ – మౌఖరి వంశం
4) పైవన్నీ సరైనవే

52. జతపరచండి.

పదజాలం
i) రాజస్తానీయ
ii) మహాబలాధీకృత
iii) భాండాగారాధీకృత
iv) తుల్యమేయ
v) ధ్రువాధికరణ

అర్థం
a) కోశాధికారి
b) అమ్మకం పన్ను
c) పన్ను వసూలు చేసే అధికారి
d) సేనాపతి
e) విదేశీ వ్యవహారాలు

1) i-e, ii-d, iii-c, iv-b, v-a
2) i-e, ii-b, iii-c, iv-d, v-a
3) i-c, ii-d, iii-a, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

53. సి–యూకి గ్రంథం ప్రకారం, క్రీ.శ. 7వ శతాబ్దంలో భారతీయులు ఏం తినరని పేర్కొన్నారు?
1) ఉల్లి, వెల్లుల్లి
2) మిరపకాయ, కందిపప్పు
3) అల్లం, మెంతులు
4) పెసరపప్పు, మినప పప్పు

54. కనోజ్‌లో జరిగిన సర్వమత మహాసభ అధ్యక్షుడెవరు?
1) భాస్కర వర్మ 2) హుయాన్‌త్సాంగ్
3) తాయిసుంగ్ 4) గౌడశశాంకుడు

55. ‘దానధర్మ క్షేత్రం’ అని ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?
1) కనోజ్ 2) అజ్మీర్
3) ప్రయాగ 4) శ్రీనగర్

56. హర్షుడి తండ్రి ఎవరు?
1) ఆదిత్య వర్ధనుడు 2) రాజ్య వర్ధనుడు
3) ప్రభాకర వర్ధనుడు
4) భాస్కర వర్మ

57. కింది వాటిలో సరైన జత ఏది?
1) యశోమతీదేవి – హర్షుడి తల్లి
2) కామరూప – అసోం
3) సోమోద్భవ – నర్మదా నది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 3	2) 1	3) 2	4) 4	5) 1
6) 3	7) 4	8) 1	9) 2	10) 2
11) 1	12) 3	13) 2	14) 1	15) 3
16) 1	17) 2	18) 3	19) 4	20) 2
21) 4	22) 2	23) 2	24) 1	25) 3
26) 2	27) 1	28) 1	29) 4	30) 4
31) 4	32) 1	33) 2	34) 3	35) 2
36) 4	37) 1	38) 2	39) 1	40) 3
41) 1	42) 4	43) 2	44) 4	45) 3
46) 4	47) 1	48) 2	49) 3	50) 3
51) 4	52) 4	53) 1	54) 2	55) 3
56) 3	57) 4			

మౌలికాంశాలపై పట్టు సాధిస్తే సమాధానాలు సులువే!



సూర సత్యనారాయణ
ప్రిన్సిపల్, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, శేరిలింగంపల్లి.

'నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)ని సమర్థంగా అమలు చేసేలా పదో తరగతి జీవ శాస్త్రంలో అధ్యాయాలను పొందుపర్చారు. విద్యార్థులు ప్రతి పాఠ్య భాగంలోని మౌలికాంశాలపై పట్టు సాధిస్తే, ప్రశ్నలను ఏ రూపంలో ఇచ్చినా సులభంగా సమాధానాలు రాయొచ్చు.



అధ్యాయాల విశ్లేషణ

జీవశాస్త్రంలో మొత్తం పది అధ్యాయాలున్నాయి. అవి

1) పోషణ – ఆహార సరఫరా వ్యవస్థ
2) శ్వాసక్రియ – శక్తి ఉత్పాదక వ్యవస్థ
3) ప్రసరణ – పదార్థ రవాణా వ్యవస్థ
4) విసర్జన – వ్యర్థాల తొలగింపు వ్యవస్థ
5) నియంత్రణ – సమన్వయ వ్యవస్థ
6) ప్రత్యుత్పత్తి – పునరుత్పాదక వ్యవస్థ
7) జీవక్రియలో సమన్వయం
8) అనువంశికత
9) మన పర్యావరణం – మన బాధ్యత
10) సహజ వనరులు

సీసీఈ విధానంలో అధ్యాయాల వారీగా వెయిటేజీ ఉండదు. పబ్లిక్ పరీక్షల్లో విద్యా ప్రమాణాలకు మాత్రమే వెయిటేజీ ఉంటుంది.

విద్యా ప్రమాణాలు

విద్యా ప్రమాణాలు	వెయిటేజీ	మార్కులు
విషయావగాహన	40%	16
ప్రశ్నించడం, పరికల్పన చేయడం	10%	04
ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు	15%	06
సమాచార సేకరణ, నైపుణ్యాలు, ప్రాజెక్ట్ పనులు	15%	06
బొమ్మలు గీయడం, నమూనాలు తయారు చేయడం	10%	04
అభినందించడం, సౌందర్యాత్మక స్పృహ కలిగి ఉండటం, విలువలు పాటించడం, నిజ జీవిత వినియోగం, జీవ వైవిధ్యంపై సానుభూతి కలిగి ఉండటం	10%	04
మొత్తం	100%	40

- విద్యార్థులు విద్యా ప్రమాణాల వారీగా వెయిటేజీని దృష్టిలో ఉంచుకొని పాఠ్యాంశాలను అధ్యయనం చేయాలి.
- ప్రతి పాఠం చివర ఇచ్చిన కీలక పదాలను నిర్వచన రూపంలో చదవాలి.
- ప్రతి టాపిక్‌ను మైండ్ మ్యాపింగ్ విధానంలో చదివితే బాగా గుర్తుంటుంది.
- ప్రతి యూనిట్‌ను క్షుణ్నంగా చదవాలి. బట్టీపట్టే విధానాన్ని పూర్తిగా మానుకోవాలి.
- ప్రయోగాలు సొంతంగా చేయాలి. వాటికి సంబంధించిన అంశాలను తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులతో చర్చించి వివరంగా నమోదు చేసుకోవాలి.
- ప్రతి పాఠం చివర ఉన్న ప్రశ్నలను మాదిరి ప్రశ్నలుగా తీసుకొని అధ్యయనం చేయాలి.
- ఫ్లో చార్ట్‌లు, రేఖా చిత్రాలు, పటాలు, సరిపోల్చుకునే టేబుళ్లు, ప్యాసేజీలకు సంబంధించినవి బాగా సాధన చేయాలి.
